జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 213 విశాఖపట్నం | సోమవారం 03 ఏప్రిల్ 2023 | 8 పేజీలు | వెల : 5.00

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

## ఎనిమిదేళ్లైనా దొరకని పరిష్కారం ..

# విభజన సమస్యల చిక్కుముడి..





ఫైల్ ఫోటో

హైదరాబాద్, : ఎనిమిదేళ్లయినా ఇంకా విభజన సమస్యల పరిష్కారానికి నోచుకోకపోవడంపై కేంద్రం సీరియస్‌గా దృష్టి సారించింది. తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలపై హోంమంత్రిత్వ శాఖకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరు రాష్ట్రాల వాదనలు, భిన్నాభిప్రాయాలపై న్యాయ సలహా తీసుకొని ముందుకు సాగేందుకు రెడీ అవుతున్నది. తొలుత ఏకాభిప్రాయం వ్యక్తమైన అంశాలను తీర్చాలని, కోర్టులో ఉన్న పెండింగ్ అంశాలు మినహా మిగతా వాటిని పరిష్కరించాలని శ్రమిస్తోంది. 10ఏళ్ల ఉమ్మడి రాజధాని, పునర్వ్యవస్థీకరణ చట్టం చెప్పినట్లుగా గడువులోగా సమస్యల నివారణతో ముందడుగేయాలని ప్రయత్నాలు చేస్తోంది. న్యాయ శాఖ నుంచి త్వరలో రాతపూర్వక అభిప్రాయం వచ్చిన వెంటనే రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నది. ఢిల్లిలోని ఏపీ భవన్ విభజన మొదలుకొని, 9, 10వ షెడ్యూల్‌లోని సంస్థల పంపిణీ వంటివాటిపై కసరత్తు ముమ్మరం చేశారు. ఏపీ భవన్ విభజనపై తెలంగాణ నుంచి వివరణ కోరనున్నట్లు తెలిసింది. తొమ్మిది, పదో షెడ్యూల్‌లో ఉన్న మెజారిటీ సంస్థలు, కార్పొరేషన్లపై రెండు రాష్ట్రాలకు ఏకాభిప్రాయాలే ఉన్నాయి. 9వ షెడ్యూల్‌లోని 91 సంస్థలలో 68 సంస్థలపై పెద్దగా ఇబ్బందులు లేవు. హెడ్ క్వార్టర్స్‌పైనే రెండు రాష్ట్రాలు పేచీ పెడుతున్నాయి. అయితే వివాదాలున్న వాటిపై తర్వాత చర్చిద్దామని, ముందుగా వివాదాలులేని వాటి పరిష్కారం చేసేందుకు హోంశాఖ సిద్ధమవుతోంది.కేంద్రం ఎన్ని సమావేశాలు పెట్టినా ఏపీ ఇబ్బందులు సృష్టించడంతో న్యాయపరమైన ఆంటకాలు ఎదురవుతున్నాయి. ఇక ఎన్నికల ఏడాదిలో ఈ అంశం రాజకీయ పరమైన సమస్యగా ఉత్పన్నమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్‌గా దేశ్యాప్తంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ అంశాన్ని ప్రధానాంశంగా ప్రస్తావించనున్నది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం పదేళ్లలోపు సమస్యలు పూర్తిగా పరిష్కారం కావాల్సి ఉంది. అయితే ఎనిమిదేళ్లుగా జఠిల సమస్యలతో కాలయాపన జరుగుతోంది. ఎన్నికల ఏడాది ఈ సమస్యలు జాప్యంతో పరిష్కరించన పక్షంలో మళ్లి చట్టసవరణ చేయాల్సిన అవసరం నెలకొననుంది. (మిగతా 2లో..)

## పునర్వినియోగ లాంచ్ వెహికల్ ల్యాండింగ్ మిషన్ విజయవంతం : ఇస్రో



బెంగళూరు : పునర్వినియోగ లాంచ్ వెహికల్ ల్యాండింగ్ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రకటించింది. కర్ణాటక చిత్రదుర్గలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఏటీఆర్)లో ఆదివారం పునర్వినియోగ లాంచ్ వెహికల్ అటానమస్ ల్యాండింగ్ మిషన్ (ఆర్ఎల్‌వి ఎల్ఇఎక్స్) ని చేపట్టింది. డిఆర్‌డిఒ, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌తో కలిసి సంయుక్తంగా ఈ ప్రయోగం చేపట్టినట్లు ఇస్రో తెలిపింది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్), సెంటర్ ఫర్ మిలిటరీ ఎయిర్‌వర్తినెస్ అండ్ సర్టిఫికేషన్ (సిఇఎంఐఎల్‌ఎసి), ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఎడిఇ) ఏరియల్ డెలివరీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఎడిఆర్‌డిఇ) వంటి సంస్థలు ఈ పరీక్షకు సహకరించినట్లు పేర్కొంది.ప్రపంచంలోనే తొలిసారి రెక్కలున్న లాంచ్ వెహికల్‌ను హెలికాప్టర్ ద్వారా 4.5 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లినట్లు పేర్కొంది. అనంతరం ఆకాశం నుంచి సురక్షితంగా రన్‌వేపై ల్యాండింగ్ చేసినట్లు వెల్లడించింది. ఆదివారం ఉదయం 7:10 గంటలకు భారత వైమానిక దళానికి చెందిన చినూక్ హెలికాప్టర్ ద్వారా తిరిగి వినియోగించే లాంచ్ వెహికల్ (ఆర్ఎల్‌వి )ని 4.5 కిలోమీటర్ల ఎత్తుకు ఎగిరినట్లు ఇస్రో తెలిపింది. అనంతరం ఇంటిగ్రేటెడ్ నావిగేషన్, గైడెన్స్, కంట్రోల్ సిస్టమ్‌ను ఉపయోగించి దానికదే రన్‌వేపై ల్యాండ్ అయినట్లు చెప్పింది. చిత్రదుర్గలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఏటీఆర్)లో ఆదివారం ఉదయం 7:40 గంటలకు ఆటోమేటిక్ ల్యాండింగ్‌ను అది పూర్తి చేసినట్లు వెల్లడించింది. మానవరహిత రీయూజబుల్ లాంచ్ వెహికల్ (ఆర్ఎల్‌వి) అంతరిక్షం నుండి చాలా వేగంగా, ఖచ్చితత్వంతో వచ్చి భూమిపై ల్యాండ్ అయ్యిందని ఇస్రో ప్రకటించింది. ఈ ప్రయోగానికి సంబంధించిన వీడియోను ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది.

# పట్టణ ప్రజలపై పెనుభారం..




**మూడేళ్లలో 50 శాతం పెరిగిన పన్నులు**

**ప్రజల ఎజెండాతో పాలక పార్టీలపై ఒత్తిడి**

**రాష్ట్ర వ్యాప్త ప్రచార కార్యక్రమం**

**పట్టణ పౌర సమాఖ్య కన్వీనర్ సిహెచ్ బాబూరావు**

అమరావతి : పట్టణ ప్రాంత ప్రజలపై కేంద్రం ఒత్తిడితో రాష్ట్ర ప్రభుత్వం పన్నుల భారాన్ని మూడేళ్లలో 50 శాతం పెంచిందని, ఐదేళ్లలో 100 శాతానికి పెరుగుతుందని పట్టణ పౌర సమాఖ్య రాష్ట్ర కన్వీనరు సిహెచ్ బాబూరావు తెలిపారు. పెనుభారాలు మోపే ఈ చర్యలను ప్రజల ఎజెండాగా మార్చి ఈ ఏడాది కాలంపాటు ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. పట్టణ పౌర సమాఖ్య రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం విజయవాడలో జరిగింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శనివారం విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశంలో బాబూరావు మీడియాకు వివరించారు. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో 1.50 కోట్ల మంది జీవిస్తున్నారని, వారందరికీ ఆస్తిపన్నులతోపాటు గ్యాస్, పెట్రోల్, సిమెంటు, చెత్తపన్ను, మంచినీటి పన్నులు వంటివి పెనుభారంగా మారాయని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలను పరిపాలనా కేంద్రాలుగా కాకుండా పన్నులు వసూలు చేసే సంస్థలుగా మార్చేశాయని తెలిపారు. ఆస్తి విలువ అధారంగా పన్ను వసూలు చేయాలనే కేంద్ర నిర్ణయాన్ని రాష్ట్రం తూచ తప్పకుండా అమలు చేస్తోందని విమర్శించారు. గతంలో 100కు 15 శాతం పెంచారని, రెండో ఏడాది 115 శాతంపై మరో 15 శాతం పెంచారని, ఇలా రెండేళ్లలో 32 శాతం పెరిగిందని పేర్కొన్నారు. 2023 ఏప్రిల్ నుండి మరో 15 శాతం భారం విధించనున్నారని తెలిపారు. ఆస్తిపన్నుతోపాటు చెత్తపన్ను, మంచినీటి పన్ను వసూలు చేయాలనే ప్రభుత్వ నిర్ణయం చట్ట విరుద్ధమని, దాన్ని వెనక్కు తీసుకోవాలని కోరారు. అమృత్ పథకంలో భాగంగా ఇళ్లకు నీటిమీటర్లు పెడుతున్నారని, ఇప్పటికే విజయవాడలో అమలు చేశారని తెలిపారు. ఇవేకాకుండా ఇళ్ల క్రమబద్ధీకరణ, సీలింగు, రెవెన్యూ, నాలా, ఒటిఎస్ వంటి రూపాల్లో పెనుభారం మోపుతున్నారని పేర్కొన్నారు. భారాలను పక్కదారి పట్టించేందుకు ఆస్తిపన్నులో వడ్డీ మాఫీ అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారన్నారు. 24 శాతం పెనాల్టీ విధించాలనే నిబంధనను మార్చి నామమాత్రపు పెనాల్టీలు ఉండేలా చూడాలన్నారు.

(మిగతా 5లో..)

## విజయవాడలో డ్రగ్స్ కలకలం

విజయవాడ: ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న 40 గ్రాముల డ్రగ్స్‌ను పోలీసులు సీజ్ చేశారు. బెంగుళూరు నుండి విజయవాడకు ఈ డ్రగ్స్‌ను తరలిస్తున్నారు. బెంగుళూరు నుండి ఆర్టీసీ బస్సులో ఈ డ్రగ్స్ సరఫరా చేశారు. బెంగుళూరు నుండి విజయవాడకు బయలుదేరిన ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు బ్యాగు ఇచ్చారు గుర్తు తెలియని వ్యక్తులు. ఈ బ్యాగును విజయవాడలో అందించాలని చెప్పారు. అయితే ఈ బ్యాగులో డ్రగ్స్ ఉన్న విషయం తెలియని డ్రైవర్ వైవీ రావు ఆ బ్యాగును తీసుకున్నాడు. ఆదివారం నాడు తెల్లవారుజామున ఈ బస్సు విజయవాడకు చేరుకుంది. ఈ బస్సు విజయవాడకు చేరుకున్న తర్వాత బస్సు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బస్సు డ్రైవర్ వైవీ రావు వద్ద ఉన్న బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. ఈ బ్యాగులో ఉన్న ప్యాంట్ చుట్టూ 40 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ బ్యాగులో డ్రగ్స్ ఉన్న విషయం తనకు తెలియదని డ్రైవర్ వైవీరావు పోలీసులకు చెప్పినట్టుగా సమాచారం

## రాష్ట్ర బడ్జెట్‌లో స్వల్ప మార్పులు

**బడ్జెట్ రూ.2.93 లక్షల కోట్లు**



అమరావతి : రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కన్నా రూ.14 వేల కోట్లు అదనంగా పెరిగింది. 2023–24 సంవత్సరానికి అసెంబ్లీలో రూ.2,79,279 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. అయితే ద్రవ్య వినిమయ బిల్లు సమయంలో ఈ మొత్తం రూ.2,93,339 కోట్లుగా మార్పు చేశారు. ఈ మొత్తంతోనే బడ్జెట్ బిల్లును ఆమోదించారు. ప్రణాళిక, ఆర్థిక శాఖకు సంబంధించిన కేటాయింపుల్లోనే నిధులు పెరిగినందునే ఈ మార్పులు చేసినట్లు తెలిసింది.

# కృష్ణాజిల్లాలో భారీ వర్షం..

**జనాలను హడలెత్తించిన పిడుగులు**



కృష్ణా: జిల్లాలోని గుడివాడలో భారీ ఉరుములు, ఈదురు గాలులతో కురుస్తున్న భారీ వర్షం పడింది. అక్కడక్కడ పిడుగులు పడడంతో ప్రజానీకం హడలెత్తిపోతున్నారు. భారీ వర్షానికి జలమయమైన లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అలాగే పామర్రులో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పెదముద్దాలిలో పిడుగుపాటుకు రెండు చూడి గేదెలు మృతి చెందాయి. లక్ష రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లింది. అలాగే కొమరవోలులో పొలంలో పనిచేస్తుండగా పిడుగుపాటుకు ఇస్సాకు అనే రైతు గాయపడ్డాడు. మరోవైపు తూర్పుగోదావరి జిల్లాలో అనపర్తి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. వరద ప్రభావంతో రహదారులు జలమయమయ్యాయి. భారీ ఈదురుగాలులతో చెట్లు నేలకొరిగాయి. అలాగే విజయనగరంలో కుండపోత వర్షం కురిసింది.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# విభజన సమస్యల చిక్కుముడి..

(మొదటిపేజీ తరువాయి)

దీంతో మరిన్ని కొత్త చిక్కులకు ఆస్కారం ఇచ్చినట్లేనని నిపుణులు అంటున్నారు.

**అందిన నివేదిక**

కొన్ని అంశాల్లో ఇప్పటికే రాజీపడిన తెలుగు ప్రభుత్వాలు గతంలో అనే దఫాలుగా విభజన సమస్యలపై నివేదికలు సిద్ధం చేయాలని ఈ మేరకు ఇద్దరు సీఎంలు ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చారు. త్రిసభ్య కమిటీలూ కృషి చేశాయి. తెలంగాణ భూభాగంపై ఉన్న పలు ప్రభుత్వరంగ సంస్థలు, విశ్వవిద్యాలయాల్లో పంపకాలకు సంబంధించి చట్టంలోని 9వ, 10వ షెడ్యూళ్ళలో పొందుపరిచిన అంశాలు అత్యంత కీలకమైనందున అందుకు చీఫ్ అడ్వయిజర్ రాజీవ్‌శర్మ నేతృత్వంలోని ఉన్నతాధికారుల కమిటీ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి ప్రభుత్వానికి అందజేసింది.

**సీఎం కేసీఆర్ సూచనలతో పురోగతి**

ఈ అంశంపై కొద్ది రోజుల క్రితం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆస్తులు, అప్పులు, ఇతర చిక్కుముడి అంశాలపై ఏ విధంగా ముందడుగువేస్తే రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలుగకుండా ఉంటుందన్న కోణంలో కూలంకషంగా చర్చించారు. ప్రధానంగా పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని 9వ, 10వ షెడ్యూల్‌లలో పేర్కొన్న పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లు, స్వయం ప్రతిపత్తి సంస్థల్లో చిక్కుముడిగా మిగిలిన అంశాలపై ఈ ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చించి తుదినిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దాదాపు ఎనిమిదేళ్ల కాలంగా పరస్పర విభేదాలతో పరిష్కారానికి నోచుకోకుండా మిగిలిన సమస్యలన్నింటిని సావధానంగా పరిష్కరించుకునేందుకు సమయం మించిపోతున్నది. చట్టం సూచించిన మేరకు ఉమ్మడి ఆస్తులుగా మిగిలిన కార్పొరేషన్లను 58:42 నిష్పత్తి ప్రాతిపదికన పంపకాలు చేస్తే సమస్య సగం పరిష్కారం కానున్నది. అయితే ఆస్తులు, అప్పులపై ఈ క్రమంలో తలెత్తిన సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కారమయ్యే పరిస్థితి ఇప్పుడు లేదు. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఆర్టీసీ లాంటి ఎక్కువ ఆదాయ వనరులు, ఆస్తులు కలిగి ఉన్న ప్రభుత్వరంగ సంస్థల పంపిణీ ఇన్నాళ్ళూ వివాదాస్పదంగా మారి ప్రభుత్వాల మధ్య ఆంతర్యం పెంచేలా చేసింది. విభజన చట్టంలోని 9వ షెడ్యూల్‌లో మొత్తం 91 సంస్థల్లో షీలాబీడే కమిటీ 68 సంస్థలకు చెందిన ఆస్తులను పంపిణీ చేసింది. రాష్ట్రం ఒప్పుకోని 22 సంస్థల విభజనపై షీలాబీడే కమిటీ సిఫార్సులను తెలంగాణ ఒప్పుకోవడం లేదు. ఈ సంస్థలకు చెందిన ఆస్తులే 90శాతంగా ఉన్నాయి. ఇక దిల్ భూములు, కరెంటు బకాయిలు, డిపాజిట్లపై రాద్ధాంతం నడుస్తోంది. ఏ షెడ్యూల్‌లో లేని 32 సంస్థల అంశం కూడా వివాదాస్పదంగా మారింది.

**రాష్ట్రాల మధ్య ఇచ్చిపుచ్చుకునే దోరణి**

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచీ పొరుగు రాష్ట్రాలతో ఇచ్చిపుచ్చుకునే ధోరణిని అవలంబిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విషయంలో మరింత వెసులుబాటు కల్పిస్తోంది. తెలుగు రాష్ట్రాల మధ్య సంబంధాలను మరింత బలపరుచుకుని ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికతో అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలు ప్రారంభించింది. అయితే అంతకు ముందే పరిష్కరించుకోవాల్సిన విభజన సమస్యలు, జల వివాదాలపై కసరత్తు జరుగుతోంది. ఏపీలో ప్రభుత్వం మారాక ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో సఖ్యతను పెంచుకున్న తెలంగాణ సీఎం కేసీఆర్ అనేక అంశాల్లో సర్దుబాటు ధోరణిని ప్రదర్శిస్తున్నారు.

**గత భేటీలో తేలని అంశాలను కూడా**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య విభజన సమస్యలు, వివాదాల పరిష్కారంపై కేంద్ర హెూంశాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27న న్యూఢిల్లి నార్త్ బ్లాక్‌లో జరిగిన భేటీలో రెండు రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు. అప్పటి భేటీలో ఎటువంటి పురోగతి లేకుండా పోయింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014కు లోబడి తీసుకునే అన్ని నిర్ణయాలకు కట్టుబడి ఉంటామని తెలంగాణా ప్రభుత్వం ఈ సమావేశానికి వివరించింది. విభజన చట్టాన్ని తుంగలో తొక్కుతూ ఏపీ ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆక్షేపించింది. అనేక అంశాలపై కోర్టుకు వెళ్తూ ఏపీ కాలం వృధా చేస్తోందని కేంద్ర హూంశాఖకు తెలంగాణ ఫిర్యాదు చేసింది. గత సమావేశంలో విద్యుత్ బకాయిల విషయం తేలలేదు. షెడ్యూల్ 9 సంస్థల విషయంలో డాక్టర్ షీలాబిడే కమిటీ సిఫార్సులను పూర్తిస్థాయిలో ఆమోదించాల్సి ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పీటముడి వేసింది. 2017 మే నెలలో ఇచ్చిన హెడ్ క్వార్టర్ నిర్వచనం మేరకే వాటిని విభజించాలని తెలంగాణ మరోసారి నివేదికలో వెల్లడిస్తోంది. జిల్లాల్లో ఉన్న షెడ్యూల్ 10 ఆస్తుల పంపకానికి నిబంధనలు ఒప్పుకోవన్న తెలంగాణా వాదనకు కేంద్రం మద్దతు తెలిపింది. సెక్షన్ 53 ప్రకారం నిబంధనలకు అనుగుణంగా 68 సంస్థల విభజనకు గతంలోనే ఓకే చెప్పడంతో తెలంగాణకు మేలు జరిగే అవకాశం ఉంది. షీలా బిడే కమిటీ చేసిన మిగిలిన 23 సంస్థల విభజన నిబంధనలకు విరుద్ధమని తెలంగాణ ఈ సమావేశానికి తెలపనున్నది. ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసులో, షెడ్యూల్ 10 సంస్థల ఆస్తులు, అప్పుల విభజనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి అధికార పరిధి లేదని తెలంగాణ పేర్కొనాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లో లేని 32 సంస్థల విభజన కుదరదని తెలంగాణ తేల్చి చెప్పి వాటిని విభజించాలంటే చట్ట సవరణ అవసరమన్న రాష్ట్ర ప్రభుత్వం ఈ వాదనకే కట్టుబడి ఉంది. వాటిలో 10సంస్థలు మూతపడ్డాయని తాజాగా వెల్లడించనుంది. పునర్విభజన చట్టంలో పొందుపరచని అంశాలను రాష్ట్ర విభజన జరిగిన 3 ఏళ్లలోపే కేంద్రం దృష్టికి తీసుకురావాలని సెక్షన్ 66లో స్పష్టంగా ఉంది. పునర్విభజన చట్ట ప్రకారం షెడ్యూల్ 10 సంస్థల విభజన జరిపితే అభ్యంతరం లేదన్న తెలంగాణ ఇదే వాదనను వినిపించేందుకు సిద్ధమవుతున్నది. షెడ్యూల్ 9, 10 సంస్థల విభజన వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ అనవసరంగా కోర్టు గడప తొక్కింది. అందువల్లే విభజనలో జాప్యం అవుతోందని విభజన భేటీలో ప్రస్తావించేలా నివేదికలు రూపొందించుకున్నది.

# రాజ్యాధికారం సాధించడమే పార్స్ అంతిమ లక్ష్యం..

## రాజంపేట పార్లమెంట్ సర్వసభ్య సమావేశంలో పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్.కె.శివభాగ్యరావు





రాజంపేట ఏప్రిల్2 (ప్రజా పాలన ప్రతినిధి) :బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజనుల ఆత్మ గౌరవాన్ని పరిరక్షించుకుందామని పూలే అంబేడ్కర్ రాజ్యాధికారి సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ కే శివభాగ్యరావు పిలుపునిచ్చారు. ఆదివారం రాజంపేట పార్లమెంట్ సర్వసభ్య సమావేశంలో పార్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ ఏ .బలరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏపీ స్టేట్ కోఆర్డినేటర్స్ డాక్టర్ పరమశివన్ ,షంషేర్ సయ్యద్, ఆంధ్రప్రదేశ్ మీడియా ఇంఛార్జి గురజాల. శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ కన్వీనర్ డాక్టర్.కె.శివభాగ్యరావు ఐఆర్ఎస్ విఆర్ఎస్ హాజరయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి బహుజన నాయకులు పెద్ద ఎత్తున హాజరైన ఈ సమావేశంలో బహుజనుల సమస్యలపై సమిష్టి ఇష్టాగోష్టి చర్చ జరిగిన సందర్భంగా డాక్టర్ శివ భాగ్య రావు మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆశయాల పట్ల అవగాహన కల్పించడానికి కదలి రావాలని పిలుపునిచ్చారు. బహుజన కులాల మధ్య అంతరాలను తొలగించి మన పార్స్ సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మగౌరాన్ని కాపాడుకుందాం అన్నారు. సమసమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాదిమంది సభ్యులుగా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిక్షించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడవాలన్నారు. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.. గుడిసెలను ఇంకా పూరి గుడిసెలుగా.. మురికివాడలో ఇంకా మురికికూపాలుగా తయారు చేస్తూ అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నాయన్నారు. అందుకోసమే దేశ అభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలన్నదే ప్రధానమైన ప్రతిపాదనగా ఆయన స్పష్టం చేశారు.

ఎ.బలరాం మాట్లాడుతూ.... సంతకాల సేకరణలో 9000 వరకు చేయించామని , ,పార్స్ కు సంబందించి అన్నికమిటీ లను నియమించినట్లు ఈ సందర్భంగా తెలిపారు , పూలే దంపతుల పుట్టిన రోజు సెలవు ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డా.కె.కటికల శివ భాగ్యరావును శాలువాతో సన్మానించారు... రజక సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్,పార్స్ ఏపీ విద్యార్థి నాయకుడు కె. వెంకట్, రాయచోటి పార్స్ అస్సలామ్,ప్రైవేట్ టీచర్స్ లీడర్ మస్తాన్, పీలేరు పార్స్ జడ్పీటిసి సభ్యులు రవికుమార్,చిత్తూరు పార్స్ సభ్యులు యువరాజ్, పుంగనూరు పార్స్ సభ్యులు సుబ్రహ్మణ్యం, రిటైర్ ఎంప్లాయీస్ లీడర్ ఇస్మాయిల్,,మునిరత్నం, శివాజి,తదితరులు పాల్గొన్నారు.







# పక్షవాత లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు: డాక్టర్ శరత్ చంద్ర

**తలనొప్పి, ఫిట్స్‌కు, అందుబాటులో అత్యాధునిక వైద్యం**




చీరాల, ఏప్రియల్ 02, ప్రజాపాలన : పక్షవాత లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని, తల నొప్పి,ఫిట్స్ కు, అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉందని, డాక్టర్ శరత్ చంద్ర అన్నారు.శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్, చంద్ర న్యూరో కేర్ సెంటర్ గుంటూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో, చీరా ల రోటరీ క్లబ్ భవనం నందు, గ్రామీణ ప్రాథమిక వైద్యులకు, న్యూరాలజీ, గ్యాస్ ట్రబుల్, జ్వరాలు,షుగర్ సంబంధిత వ్యాధులపై, శ్రీ కామా క్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు అధ్యక్షతన, ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో, ముఖ్య అతిథిగా డాక్టర్ శరత్ చంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్.శరత్ చంద్ర మాట్లాడుతూ, పక్షవాత లక్షణాలను మొదటి దశలో గుర్తిస్తే, పక్షవాతం వలన వచ్చు సైడ్ ఎఫెక్ట్స్ నుండి కోలుకొని, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని, ఫిట్స్ అనేవి ఒక లక్షణమే, కానీ వాటికి అసలైన కారణాన్ని కను క్కొని సరైన చికిత్స అందించాలని, ఫిట్స్ పై ఉన్న మూఢనమ్మకాలను తొలగించాలని, ఫిట్స్ వచ్చినప్పుడు, చేతిలో తాళాలు, ఇనుప వస్తువులు వంటివి పెట్టడం వల్ల, ఎటువంటి ఉపయోగం ఉండదని స్పష్టం చేశారు. జ్వరంతోపాటు, లివర్, కిడ్నీలకి సంబంధించిన వ్యాధుల లక్షణాలు గుర్తించినట్లయితే, నిర్లక్ష్యం చేయకుండా, సరైన వైద్యాన్ని తీసుకోవాలని జ్వరం, షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ తులసీరామ్ వివరించారు. లివర్ కి సంబంధించిన అనేక జబ్బులకు ప్రధానకారణం మద్యపానం అని, మద్యపానానికి దూరంగా ఉండి, వ్యాయామం, వైద్యుల సూచనల మేరకు, ఆహార నియమాలను పాటిస్తే, లివర్ సమస్యలు, గ్యాస్ ట్రబుల్ సమస్యలు రావని, గ్యాస్ ట్రబుల్, లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ నాగూర్ భాషా తెలిపారు. కార్యక్రమంలో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ జిఎం.తాడివలస సురేష్, కాసా మురళి, నంగు రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఖాదర్, చిన్న, చీరాల, పర్చూరు పరిసర ప్రాంత గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్ అన్నతోనే రాష్ట్ర భవిష్యత్తు

చీరాల, ఏప్రియల్ 02, ప్రజాపాలన : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే, రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, తమ నమ్మకమే కాకుండా, ప్రజలందరికి జగన్ అన్న పైనే నమ్మకం ఉందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ, వైసీపీ ప్రభుత్వం మళ్లీ రావాలని కోరుకుంటున్నా రని, వైఎస్సార్ సిపి ఇన్చార్జి కరణం వెంకటేష్‌బాబు స్పష్టం చేశారు. చీరాల మండలం రామకృష్ణాపురం శాసనసభ్యుల వారి కార్యాలయం దగ్గర, చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమానికి విశేషస్పందన లభించింది. చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి ఇంటికి ,ప్రతి వాహనానికి, అంటించేందుకు వీలుగా ఉన్న వైసీపీ స్టిక్కర్ల కిట్స్‌ను, వైసిపి ముఖ్యనేతలు,మండల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు తది తరులకు పంపిణీ చేశారు. తొలుత వైసిపి నాయకులు,కార్యకర్తలు, వైసిపి ఇన్చార్జి వెంకటేష్‌కు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ జంజనం.శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, అర్బన్ ఫైనల్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పోలీస్ హౌసింగ్ కార్పొ రేషన్ డైరెక్టర్ మల్లీ వైష్ణవి, వ్యవసాయ సలహా మండలి జిల్లాప్రతినిధి పులి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, చీరాల వ్యవ సాయ సలహామండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి,వేటపాలెం ఆర్‌బికే చైర్మన్ పల్లప్రోలు శ్రీనివాసరావు, చీరాల, వేటపాలెం మండలాల నాయ కులు, జేసీఎస్ మండల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజ సేవే లక్ష్యంగా కంటి వైద్య శిబిరాలు



పర్చూరు, ఏప్రియల్ 02, ప్రజాపాలన : ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్ ఆధ్వర్యంలో, శంకర్ కంటి ఆసుపత్రి , అంధత్వ నివారణ సంస్థ సౌజ న్యంతో, ఆదివారం ఏలూరి క్యాంప్ కార్యాలయంలో, నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి, విశేష స్పందన లభించింది.తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు, స్వర్గీయ ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి, నాయకులు పూలమాల వేసి క్యాంపును ప్రారంభించారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన వైద్య శిబిరం, మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది. మొత్తం 554 మంది హాజరుకాగా, 250 మందిని కంటి వైద్య శస్త్ర చికిత్సకు, వైద్యులు రిఫర్ చేశారు.కంటి వైద్య శిబిరానికి హాజరైన వారికి, ప్రత్యేక షామియనాలు వేశారు. పురుషులకు, మహిళలకు వేరు వేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. క్యాంపుకు హాజరైన వారికి, బీపీ, రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ శిబిరంలో డాక్టర్ మోనీషా, డాక్టర్ దృశ్య లు, కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నోవా అగ్రి గ్రూప్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఏటుకూరి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, గత 15 ఏళ్లుగా ఏలూరి చారిట బుల్ ట్రస్ట్, నోవా అగ్రిగ్రూప్స్ ఆధ్వర్యంలో, అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రధానంగా ప్రతి ఒక్కరికి కంటిచూపు అందించడమే లక్ష్యంగా, ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. లక్షమందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడమే లక్ష్యంగా, నిరంతరం కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా, కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యవంతమైన స మాజం కోసం, కంటి వైద్య శిబిరాలతో పాటు మోకాళ్ళ ఆపరేషన్లు, మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. సమాజ శ్రేయస్సు కోసం, ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ఏలూరి, రాజకీయాలకతీతంగా సేవాకార్యక్రమాలు అందచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తాటి నాగేశ్వరరావు, తోండే పు ఆదినారాయణ, కామేపల్లి హరిబాబు, కామినేని జనార్ధన్, పెంట్యాల శరత్, చిరంజీవి, రామారావు, రమణ, మణి కంఠ, పర్వతాలు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులకు 'లోకేష్' అండ



మంగళగిరి, ప్రజాపాలన ప్రతినిధి, ఏప్రిల్ 2: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో చిరు వ్యాపారికి బడ్డీకొట్టు సమకూరింది. ఈ మేరకు మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మండలం ప్రాతూరు గ్రామానికి చెందిన ప్రాతూరు ఆదమ్మ జీవనోపాధి కోసం లోకేష్ స్థానిక నాయకుల ద్వారా ఆదివారం బడ్డీకొట్టును అందచేయించారు. పాడైపోయిన బడ్డీకొట్టుతో ఇబ్బంది పడుతూ వ్యాపారం కొనసాగిస్తున్న ఆదమ్మ తనకు బడ్డీకొట్టు అందజేయాలని లోకేష్‌ను ఆర్జి ద్వారా కోరగా స్పందించిన ఆయన స్థానిక నాయకుల ద్వారా సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆదమ్మ లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో చిరు వ్యాపారం చేసుకొని జీవించే పేదలకు లోకేష్ అండగా నిలుస్తున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షుడు అమరా సుబ్బారావు, టీడీపీ ప్రాతూరు గ్రామ అధ్యక్షుడు అరవపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రాతూరు రాజేష్, తెలుగు మహిళ గ్రామ అధ్యక్షురాలు దాసరి రాజ్యలక్ష్మి, గుర్రపు ఏసుదానమ్మ, పాటిబండ్ల నరసింహారావు, భీమవరపు సుబ్బారెడ్డి, చౌక్కా మోహన్ రావు, సంకూరు బ్రిడ్జి రాజు, సంకూరు చిన్న బాబు, ప్రాతూరు జోషి, పాటిబండ్ల వంశీ, పులి కృపాసాగర్, పాటిబండ్ల చంటి, బొడ్డు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో ఘనంగా తిరువంజన సేవ



మంగళగిరి, ప్రజా పలన ప్రతినిధి, ఏప్రిల్ 2: ఁ ఀ వ ు ఁ ా ం ఁ పరివ్రాజకాచార్యులు త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళా శాసనాలతో త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో విజయకీలాద్రి దివ్యక్షేత్రం 'అష్టలక్ష్మి సమేత లక్ష్మీనారాయణ స్వామివారి సన్నిధిలో ప్రథమ వార్షికోత్సవాలు' రెండో రోజు ఆదివారం ఉదయం 8.30గంటల నుండి 10గంటలవరకు 'ధనలక్ష్మి, సంతాన లక్ష్మి' అమ్మవార్లకు తిరుమంజన సేవను ఘనంగా నిర్వహించారు. అలంకరణ అనంతరం 10గంటల నుండి 12 గంటలవరకు తొమ్మిది సన్నిధులలో గులాబీ పుష్పాలతో సహస్రనామార్చన, కుంకుమార్చన, విశేష ప్రసాద నివేదన, మంగళా శాసనం, తీర్థప్రసాద గోష్ఠి వైభవంగా జరిగాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులందరికీ శుభాకాంక్షలు, విజయీభవ: మంత్రి జోగి రమేష్



పెడన, ప్రజా పాలన ప్రతినిధి: నియోజకవర్గ పరిధిలో మరియు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ దంపతులు మరియు వారి తనయుడు జోగి రాజీవ్ శుభాభినందనలు తెలియజేశారు. పెడన నియోజకవర్గంలో అన్ని పదో పరీక్షకేంద్రాలలో సకల సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని మంత్రి జోగి రమేష్ ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగరాదన్నారు. పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరుశాతం ఫలితాలు రావాలని మంత్రి ఆశాభవం వ్యక్తం చేశారు. రేపటి నుంచి పరీక్షలకు హాజరవుతున్న ప్రతీ విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తారని మంత్రి జోగి రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. దూర ప్రాంతాల నుంచి పరీక్షల రాయడానికి వచ్చే విద్యార్థులు హాల్ టికెట్లు చూపిస్తే ఆర్టీసి బస్సు లలో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించాలని సీఎం జగన్ గారు ఆ సంస్థ అధికారులను ఆదేశించారని మంత్రి జోగి రమేష్ గుర్తు చేశారు. మరోవైపు మంత్రి జోగి రమేష్ తనయుడు, యువ నాయకుడు పదవ తరగతి పరీక్షల్లో మండలాలు వారీగా అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదు రూపేణా ప్రథమ /ద్వితీయ మరియు తృతీయ బహుమతులు ప్రకటించడం ఈ సందర్భంగా గమనార్హం.

## మోడీ హటావో... దేశ్ కి బచావో.... ప్రజా చైతన్య ప్రచార యాత్రలు జయప్రదం చేయండి: సిపిఐ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 2 (ప్రజాపాలన ప్రతినిధి): మోడీ హటావో దేశ్ కి బచావో నినాదంతో ప్రజా చైతన్య ప్రచార యాత్రలు జయప్రదం చేయండి. పల్నాడు జిల్లా సిపిఐ కార్యాలయంలో వామపక్షాల సమావేశం. దిబీ 02-04-2023బీ పల్నాడు జిల్లాబీ నరసరావుపేట: సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ మండల కేంద్రాలలో గ్రామీణ ప్రాంతాలలో వామపక్షాల ఆధ్వర్యంలో మోడీ హటావో దేశ్ కి బచావో నినాదంతో ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించడం జరుగుతుందని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. నరసరావుపేట లోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం మూడు గంటలకు జరిగిన ఉభయ కమ్యూనిస్టు పార్టీల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రమాదకర మతోన్మాద విధానాల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వ అడుగులకు మడుగులొత్తని రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం పెత్తం దారి విధానాలపైన నియంతృత్వ పోకడలపై నిరసిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని పరిరక్షించాలని ప్రతిపక్ష పార్టీలపై ఆయా రాష్ట్రాల నాయకత్వంపై సిబిఐ, ఈడి లతో తప్పుడు కేసులు బనాయించి అరాచక విధానాలు అవలంబించడాన్ని, పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వాన్ని నిల దీసే సభ్యులపై, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు బనాయించి పార్లమెంటు సభ్యత్వానికి కూడా అనార్హుడుగా ప్రకటించడాన్ని నిరసిస్తూ దేశంలో దళిత, మైనార్టీ వర్గాల పైన జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ ఈ ప్రచార యాత్ర జరుగుతుందని వారన్నారు. రాష్ట్రంలో కూడా ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అరాచక పాలనకు అంతం పలకాలని రాష్ట్ర రాజధానిగా అమరావతినినే కొనసాగించాలని, రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకోవాలని, పోలవరం ప్రాజెక్టును వెంటనే యుద్ధప్రాతిపదికన నిర్మించాలని దానికి తగిన నిధులను వెంటనే కేంద్రం విడుదల చేయాలని నిర్వాసితులకు తక్షణమే నష్టపరిహారాన్ని విడుదల చేసి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 14వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 30వ తేదీ వరకు పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గ కేంద్రాలలో సిపిఐ సిపిఎం వామపక్షాలు నిర్వహించే ఈ ప్రచార పాదయాత్రలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము, సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, రోడ్డా అంజిరెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి. శివకుమారి, షేక్ సిలార్ తదితరులు పాల్గొన్నారు.

## సరికొత్తగా ముస్తాబైన భీమవరంలోని మలబార్ గోల్డ్ షోరూమ్



భీమవరం ప్రజా పాలన :దేశంలోని అతిపెద్ద బంగారు మరియు వజ్రాభరణాల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గో డైమండ్స్ తమ భీమవరం షోరూమును జువ్వలపాలెం రోడ్లో 2023 ఏప్రిల్ 01వ తేదీన పునఃప్రారంభించింది. షోరూము పునఃప్రారంభోత్సవంను కొయ్యే మోషేను రాజు,ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్తు అధ్యక్షులు, శ్రీనివాస్ శాసన సభ్యులు భీమవరం, వినియోగదారులు, శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ %డ% డైమ ప్రతినిధులైన అర్జున్ భీమవరం స్టోర్ హెడ్, ఇంతియాజ్ భీమవరం స్టోర్ హెడ్ శ్రీ నిఖిల్ చంద్రన్ విజయవాడ స్టోర్ హెడ్ సమక్షంలో ఘనంగా షోరూమ్ పునః ప్రారంభించబడింది. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ మాట్లాడుతూ "భీమవరం లోని మా కస్టమర్లకు ఆభరణాలు షాపింగులో సరికొత్త అనుభవాన్ని అందించడం పట్ల మేమెంతో సంతోషిస్తున్నాము. మా సేవలను వృద్ధి చేయడానికి మరియు మెరుగుపరచడానికి వినియోగదారులు అందించే తిరుగులేని మద్దతు మాకెంతో సహాయపడింది, దీనికి మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. పునరుద్ధరించబడిన మలబార్ షోరూములో మా వినియోగదారులకు అంతర్జాతీయ స్థాయి షాపింగ్ అనుభూతిని అందించడంతో పాటు, ప్రతి వేడుకకు, ప్రతి సందర్భానికి తగిన వివిధ రకాల డిజైన్లను అందించబడతాయి" అన్నారు.

## బిజెపి పార్టీని బలోపేతం చేయటానికి అందరూ కలిసి పనిచేయాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 2 (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లాలో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి నాయకులు కార్యకర్తలు కలిసి పనిచేయాలని బిజెపి నాయకులు తెలిపారు ఆదివారం స్థానిక గీతామందిర్ లో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో నూతనంగా నియోజకవర్గ కన్వీనర్ పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ రంగిశెట్టి రామకృష్ణ కి, పట్టణ అధ్యక్షుడు వీరమల్ల వెంకటేశ్వరరావు కి అభినందన సభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందు సాంబశివరావు ,గౌరవ అతిథిగా ఆలోకం సుధాకరబాబు మరొక అతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి కోటేశ్వరరావు పాల్గొని బూత్ స్థాయిలో పార్టీ పటిష్టానికి,సంస్థాగత నిర్మాణానికి,నాయకత్వ విధానాలను,పార్టీ భావజాలాన్ని ఏ విధంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే అంశాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నరసరావుపేట అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు, యువకులు చందు సాంబశివరావు సమక్షంలో భారతీయ జనతాపార్టీ లో జాయిన్ అవ్వటం జరిగినది. అలాగే పట్టణ ప్రధాన కార్యదర్శి గా మట్టా ప్రసాద్ , చందు సాంబశివరావు చేతుల మీదుగా నియామక పత్రం అందించటం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకుమాను కోటేశ్వరరావు, అమ్మాజిలాని, కామినేని హనుమంతరావు, మేళం మధుబాబు, సిద్దు నాగ అనంత బ్రహ్మచారి, శంకుల చంద్రశేఖర్,శ్రీ దేవిశెట్టి శ్రీనివాస గుప్తా, చిలకల రత్తయ్య, తవ్వా మల్లికార్జున్, చంద్రపాటి సత్యనారాయణ, కాట అంజనారెడ్డి, తిప్పగూడిసే సురేష్, పెనుగొండ సుజాత , జాగదాబి లక్ష్మీ, సత్తెనపల్లి శ్రీనివాస్,షేక్ హసన్,ఏనుగుల అనిల్ తదితర పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనటం జరిగినది.

## రేవేంద్రపాడు జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మంగళగిరి, ప్రజా పాలన ప్రతినిధి, ఏప్రిల్ 2: మంగళగిరి నియోజకవర్గంలోని రేవేంద్రపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో 50 సంవత్సరాల క్రితం ఎస్ఎస్సి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. 1972-73 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థులు పెదవడ్లపూడి వై. గార్డెన్ లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆ బ్యాచ్ లో 130 మంది విద్యార్థులకు గాను 65 మంది ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురుదేవులు గతించడంతో వారి స్మరణకు గుర్తుగా స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. తమతో పాటు చదువుకున్న పూర్వవిద్యార్థుల్లో 23మంది కాలంచేయడంతో వారిని కూడా స్మరించుకుని ఘనంగా నివాళి అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో నాటి పూర్వవిద్యార్థులు జీవితంలో ఎదిగి వివిధ రంగాల్లో స్థిరపడిన పలువురు ప్రముఖులు కూడా పాల్గొని సందడి చేశారు. ఒకరినొకరు ఆత్మీయంగా మాటమాట కలిపి నాటి మధుర స్మృతులను, జీవితంలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అన్నే చంద్రశేఖర్, ఆడిటర్ రామారావు, బొర్రా సుబ్బారావు, ఆనంద ప్రసాద్ రెడ్డి, యేళ్ల రాఘవయ్య, యశోద, ఆదిలక్ష్మి పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా అందరూ గ్రూపు ఫొటో దిగి మధుర స్మృతులను పదిలంగా పెట్టుకుని సెలవు తీసుకున్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణులకు పోషకాహారం పంపిణీ



మంగళగిరి, ప్రజాపాలన ప్రతినిధి, ఏప్రిల్ 2: రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి అధ్యక్షుడు మున్నంగి వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో రీజినల్ చైర్మన్ పబ్లిక్ ఇమేజ్ ఁ ు ల వ ు ం చి లి వేణుగోపాల్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం దత్తత గ్రామమైన మెల్లంపూడి సచివాలయంవద్ద గర్భిణులకు న్యూట్రిషన్ ప్రోటీన్ ఫుడ్ సప్లిమెంట్స్ పంపిణీచేశారు. ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ వికాస్ ప్రాజెక్ట్ ఏరియా చైర్మన్ కొల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి సేవలను కొనియాడారు. దత్తత గ్రామమైన మెల్లంపూడిలో పలు రకాలుగా 14 సర్వీస్ ప్రాజెక్టులు నిర్వహించడం హర్షణీయమన్నారు. రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి అధ్యక్షుడు మున్నంగి వివేకానందరెడ్డి మాట్లాడుతూ గర్భిణుల్లో పౌష్టికాహార సమస్యలు రాకుండా రోటరీ క్లబ్ తరుపున న్యూట్రిషన్ ప్రోటీన్ ఫుడ్ సప్లిమెంట్స్ అందజేస్తున్నా మన్నారు. తమ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి కార్యదర్శి కాట్రగడ్డ శివన్నారాయణ, కోశాధికారి శెట్టి రామకృష్ణ, సభ్యులు ఓబులారెడ్డి, సుకుమార్ రెడ్డి, శెట్టి కేశవరావు, రవీంద్రారెడ్డి, నాగ కిరణ్, శ్రీను, ఆర్ సి సి మెంబర్స్, పున్నారెడ్డి, వెంకటప్పరెడ్డి, టి.పుష్పరాణి, షేక్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 03, ఏప్రిల్ 2023

# రాష్ట్రానికి అభివృద్ధి, సంక్షేమం రెండూ అవసరం

ఆధునిక రాజ్యాలలో, రాష్ట్రాల్లో అభివృద్ధి, సంక్షేమం రెండు చక్రాలవలే ముందుకు వెళ్లాలి. కానీ, ఈ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు డి.బి.టి. పేరుతో ఇచ్చి ఉండవచ్చు గానీ, అభివృద్ధి దిశ మాత్రం లేదు. ముఖ్యంగా మనలాంటి వ్యవసాయాధారిత రాష్ట్రంలో జలవనరులు ఎంతో ప్రధానమైనవి. ఎన్నో ప్రాజెక్టులు పూర్తి కావలసి ఉంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, రాయలసీమలో హంద్రీ-నీవా, పోలవరం, ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. వీటికి నిధులు కేటాయించాలి. బడ్జెట్లో రూ. 11,908 కోట్లు కేటాయించారు. వెలిగొండ ప్రాజెక్టుకి కేవలం రూ.101 కోట్లు కేటాయించారు. దానికోసం ప్రకాశం జిల్లా ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. జలవనరులకు సంబంధించి తగిన ప్రాధాన్యతనివ్వలేదు.వ్యవసాయ రంగానికి సంబంధించి...బడ్జెట్లో భాగంగా వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పించారు. ఆ పుస్తకం 36 పేజీలు వుంది. మంత్రి గారి బడ్జెట్ ప్రసంగంలో కౌలు రైతుల గురించి కేవలం నాలుగు లైన్లు మాత్రమే ఉంది. ఈ రాష్ట్రంలో డెల్టా ప్రాంతంలో ఎనభై శాతం, మెట్ట ప్రాంతంలో అరవై శాతం కౌలు రైతులే సాగు చేస్తున్నారు. వ్యవసాయానికి రూ. ఆరు లక్షల కోట్ల రుణాలను ఇస్తే, రాష్ట్రం మొత్తంలో ఉన్న కౌలు రైతులకు కేవలం రూ. ఆరు వేల కోట్లు మాత్రమే ఇచ్చారు. ఇదేమి న్యాయం? కౌలు చట్టం-2019 కౌలు రైతులకు చాలా అడ్డంకిగా ఉంది. భూయజమాని కౌలు రైతుకు తన భూమిని కౌలుకు ఇస్తున్నట్లు సంతకం చేయాలి. సంతకం ఏ భూయజమాని చేస్తాడు? అందుకే వారు రుణ అర్హత కార్డులు పొందలేకపోతున్నారు. ఈ-క్రాపింగ్ నమోదు చేయలేకపోతున్నారు. రాష్ట్రంలో వ్యవసాయం చేస్తున్న రైతు అంటే కౌలు రైతే. అయినప్పటికీ ఈ బడ్జెట్‌లో కౌలు రైతులకు పూర్తిగా అన్యాయం జరిగింది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన పథకాల్లో ముఖ్యమైంది జగనన్న ఇళ్ల పథకం. ఆ పథకాన్ని మేం కూడా బలపరుస్తున్నాం. 30.2 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారు. పదహారు లక్షల ఇళ్లు ప్రారంభించారు. నాలుగు లక్షల ఇళ్లు పూర్తి కావస్తున్నాయని చెప్పారు. కృష్ణా, గుంటూరు జిల్లాలకు వెళ్లి ఇళ్ల కాలనీల లేఅవుట్లను చూశాను. పేద వారికి ఇళ్లు రావాలని మా కోరిక. ప్రభుత్వం ఇస్తున్న లక్షా ఎనభై వేలు, ముప్పై వేలు (ఈమధ్య డ్వాక్రా బృందాల ద్వారా ముప్పై వేలు ఇస్తున్నారు), మొత్తంగా రెండు లక్షల పది వేలు ఇస్తున్నారు (రూ. 1,50,000౦30,000౦30,000). అవి బేస్‌మెంటుకు కూడా సరిపోని పరిస్థితి. చాలా ఇళ్లు బేస్‌మెంట్లోనే ఆగిపోయిన పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం తరపు నుంచి ఇతోధిక సహాయం, వడ్డీ లేని బ్యాంకు రుణాలు ఇప్పిస్తే తప్ప ఆ ఇళ్లు పూర్తి కావు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాల్సి వుంది. ప్రాథమిక పాఠశాల విద్యకు రూ. 29,000 కోట్లు, ఉన్నత విద్యకు రూ. 2,000 కోట్లు కేటాయించారు. విద్యరంగానికి మొత్తం రూ. 31,000 కోట్లు కేటాయించారు. శాతాల్లో చూసినప్పుడు పెరుగుదల పెద్దగా లేదు. ఇక్కడ మూడు విషయాలు ప్రస్తావించుకోవాలి.విద్యారంగంలో నాడు-నేడు కార్యక్రమం మొదటి దశ అయిపోయింది. రెండు, మూడో దశలు అమలుజరగాలి. అవి అమలు కావాలంటే ఎనిమిది వేల కోట్ల రూపాయలు కావాలి. తాజా బడ్జెట్‌లో రూ. 3,500 కోట్లు కేటాయించారు. చాలా స్కూల్ భవనాలు బేస్‌మెంట్, లెంటల్ లెవల్‌లో ఆగాయి. జగనన్న విద్యాకానుక పథకం కింద స్కూల్ బ్యాగులు, బూట్లు, పుస్తకాలు, నోట్ బుక్కులు ఇస్తున్నారు. ఈ సంవత్సరంలో ఇచ్చిన వాటి గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. తొంభై శాతం బ్యాగులు చినిగిపోయాయి, బూట్ల నాణ్యత లోపించింది. నేను కొన్ని వందల స్కూళ్లకు వెళ్లి చూశాను. విద్యార్థులు షూస్ ఎందుకు వేసుకొని రావడంలేదని అడిగితే చినిగిపోయాయని చెబుతున్నారు. పథకాన్ని అమలు చేయడంలో లోపాలను అరికట్టాల్సిన అవసరం ఉంది.'జగనన్న గోరు ముద్ద' పథకంలో మార్పులు తెచ్చారు. రకరకాల మెనూలు పెడుతున్నారు. కానీ అన్నం మెత్తగా మారిపోవడం వల్ల దాదాపు డెబ్భై శాతం విద్యార్థులు అన్నం తినడం లేదు. కొంతమంది విద్యార్థులు ఇంటి నుంచి అన్నం తెచ్చుకుని స్కూల్లో పెట్టే కూర కలుపుకొని తింటున్నారు. లోపాలను గుర్తించి సరిచేయాలి. విద్యారంగంలో క్షేత్ర స్థాయి పరిణామాలను గమనించాల్సిన అవసరం ఉంది. బడ్జెట్‌కి సంబంధించి వృద్ధి రేటు 11.437 శాతం ఉందని, ఆర్థిక స్థిరత్వం ఉందని చెప్పారు. రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. 'తీవ్రమైన అసంతృప్తి' అనడానికి ఒక కారణం వుంది. పదకొండో వేతన సంఘం (పి.ఆర్.సి) సిఫారసుల్లో ఉద్యోగులకు అన్యాయం జరిగింది. గత మూడు నాలుగేళ్లుగా ఒక్క డి.ఎ రాలేదు. సుమారు ఐదు వేల కోట్ల రూపాయల పి.ఎఫ్ డబ్బులు ఉద్యోగులకు రావలసి ఉంది. ముఖ్యమంత్రి గారు మౌఖికంగా ఎన్నిసార్లు చెప్పినా ఆచరణకు వచ్చేటప్పటికి కింద స్థాయిలో మంజూరు కావడం లేదు. ఇప్పుడు ఎలా వుందంటే...'అవన్నీ మాకొద్దు. నెల మొదటి రోజే మాకు జీతాలు ఇవ్వండి సంతోషిస్తాం' అనే దశకు వచ్చింది. గత ఏడెనిమిది నెలల నుంచి పదవ, పన్నెండవ, పదిహేనవ తేదీలకు కూడా జీతాలు రావడం లేదు. ఉద్యోగులకు నెలనెలా కచ్చితంగా చెల్లించాల్సిన ఇఎంఐ లు, పాల బిల్లు, కరెంటు బిల్లు తదితరాలు ఉంటాయి. రాష్ట్రంలో ఆర్థిక స్థిరత్వం ఏర్పడిందని, జీఎస్‌డీపీ వృద్ధి రేటు బాగుందని, రాష్ట్ర ఆదాయం బాగుందని ఒక వైపు చెబుతున్నారు. కానీ ఇవన్నీ అమలు జరగాలి కదా!పదకొండో వేతన సంఘం వచ్చి ఐదేళ్లు అయింది. రాష్ట్రాల స్థాయిలో ఐదేళ్లకు ఒకసారి కేంద్ర స్థాయిలో పదేళ్లకు ఒకసారి వేతన సంఘం వేస్తారు. ఇప్పుడు పన్నెండో పిఆర్‌సి వేయాల్సిన ఆవశ్యకత ఉంది. గవర్నర్ ప్రసంగంలో గానీ, బడ్జెట్‌లో గానీ పన్నెండో వేతన సంఘం గురించి ఎటువంటి ప్రస్తావనా లేదు.ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లానుకు సంబంధించిన చట్టం 2013లో చేయబడింది. అప్పుడు నేను శాసనపరిషత్ సభ్యునిగా ఉన్నాను. ఆ చట్టం అమలు రోజు మేమంతా మాట్లాడాం. ఆ చట్టం 2023తో అయిపోతుంది. బహుశా ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేస్తుంది, త్వరలో వస్తుంది. ఈ సబ్‌ప్లాన్‌ను మరింత నిర్దిష్టంగా అమలు చేయాలి. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్, కాంపోనెంట్ ప్రకారంగా ఎస్‌సి జనాభా పదహారు శాతం, ఎస్‌టి జనాభా ఏడు శాతం ఉంది. మొత్తం ఇరవై మూడు శాతం ఉంది. ఇరవై మూడు శాతం నిధులను ప్రతి డిపార్ట్‌మెంట్లో ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. కానీ పన్నెండు, పదిహేను శాతం ఖర్చు పెట్టినట్లు కనిపిస్తుంది తప్ప ఇరవై మూడు శాతం ఖర్చు చేసినట్లు కనపడదు. సబ్‌ప్లాన్‌కు అనుగుణంగా అన్ని డిపార్ట్‌మెంట్లు ఖర్చు చేయాల్సిన ఆవశ్యకత ఉంది.వెనుకబడిన తరగతులకు సంబంధించి కార్పొరేషన్లను ఏర్పాటుచేశారు. నేను 2007లో శాసనపరిషత్ సభ్యునిగా ఎన్నిక అయినపుడు ఆనాడు రాజశేఖర్ రెడ్డి గారు కొన్ని కార్పొరేషన్లను ఏర్పాటుచేశారు. ఇప్పుడు దాదాపు 56 కార్పొరేషన్లను ఏర్పాటుచేశారు.

# భయం గుప్పెట్లో త్రిపుర ప్రజలు



త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది. మార్చి 8వ తేదీన మాణిక్ షా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా హాజరయ్యారు. అదే రోజున నిరుపేద రిక్షా డ్రైవర్ హరిమోహన్ ఘోష్ తన ఇంటికి వెళ్లేసరికి ధ్వంసమైన పశువుల పాక, మంటల్లో కాలి చనిపోయిన రెండు ఆవులు, ధ్వంసమైన రిక్షా దర్శనమిచ్చాయి. ఘోష్ భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) కార్యకర్త అని స్థానిక పాలక పార్టీకి తెలిసిన తర్వాత ఇల్లు వదిలి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. అతను ఇంట్లో లేని సమయంలో మార్చి 8వ తేదీ తెల్లవారుజామున కాషాయ పార్టీకి చెందిన అల్లరిమూక పశువుల కొష్టాన్ని తగులబెట్టింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి, ఇన్‌డైజినస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐ.పి.ఎఫ్.టి) కూటమి విజయం సాధించిందని, రెండవసారి అధికారాన్ని చేపడుతుందనే ప్రకటన వచ్చిన నాటి (మార్చి 2) నుండి ప్రతిపక్ష పార్టీల మద్దతుదారులు, సభ్యుల మీద వెయ్యికి పైగా దాడులు జరిగాయి. ఎన్నికల అనంతరం జరిగిన హింస ఏ స్థాయిలో వుందంటే...ఆఖరికి నిజనిర్ధారణ కమిటీ సభ్యులైన ప్రతిపక్ష పార్టీల ఎంపీలు, ఎమ్మెల్యేలను కూడా విడిచి పెట్టలేదని సిపియం నాయకత్వంలోని వామపక్ష కూటమి, కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నారు.

**ఏకైక ఎజెండా**

ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మార్చి 2వ తేదీ నుండి జరుగుతున్న రాజకీయ హింస కారణంగా...త్రిపుర రాష్ట్ర ప్రజలు మానసిక, భౌతిక దాడులను ఎదుర్కొంటున్నారు. ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ మద్దతుదారులు, కార్యకర్తలు బిజెపి చేతిలో నిత్యం దాడులకు గురవుతున్నారు. వారి ఇళ్లు, జీవనాధారంగా ఉన్న దుకాణాలు, ఇతర ఆస్తులన్నింటినీ ధ్వంసం చేశారు. దాదాపు వెయ్యిమందికి పైగా ఇళ్ళను వదిలిపెట్టి వెళ్ళిపోయారు. వామపక్ష పార్టీలకు, కాంగ్రెస్ పార్టీకి మద్దతుదారులుగా ఉన్నారు కాబట్టి వారు ఇంటికి తిరిగి రావాలంటే డబ్బు చెల్లించాలని పాలక బిజెపి మద్దతుదార్లు ఒత్తిడి చేశారు. స్థానిక బిజెపి నాయకునికి రూ.50 వేలు చెల్లించిన తరువాత మాత్రమే తాను ఇంటికి రాగలిగానని సెపాహిజాల జిల్లాకు చెందిన సిపియం కార్యకర్త ఒకరు చెప్పారు. వారికి డబ్బు చెల్లించడంతో పాటు ఇకముందు ఎలాంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనని ప్రమాణం చెయ్యాల్సి వచ్చిందని కూడా ఆయన వాపోయాడు. ''ప్రతిపక్షాన్ని, ప్రజాస్వామిక కార్యకలాపాలను లేకుండా నాశనం చేయడమే భారతీయ జనతా పార్టీ ఏకైక ఎజెండా. బిజెపి అధికారం లోకి వచ్చిన 2018 నుండి, ఐదు సంవత్సరాలుగా తన రాజకీయ ప్రత్యర్థుల్లో ఒక భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నది. ఎలక్షన్ కమిషన్ పుణ్యమా అని ఈ భయానక వాతావరణానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ పరిస్థితుల్లో బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసి ఓడించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున కదిలి వచ్చారు. దాని ఫలితంగానే బిజెపి ఓట్ల భాగస్వామ్యం భారీగా తగ్గింది. తన వ్యతిరేక ఓట్లు చీలినందున బిజెపి విజయం సాధించింది. మళ్ళీ అధికారం చేపట్టిన తరువాత తమకు ఓట్లు తగ్గిన ప్రాంతాల్లో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. పార్లమెంటరీ ప్రతినిధుల సందర్శన సందర్భంగా ఈ విషయాలు బహిర్గతమయ్యాయి" అని త్రిపుర సిపియం రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి చెప్పున్నారు. దాడులకు పాల్పడుతున్న బిజెపి వారు, దాడులు చేస్తున్నట్లు కనిపించకుండా ఉండేలా, తమ అసలు ఎజెండాను చాలా నేర్పుగా అమలుచేసేలా జాగ్రత్తలు తీసుకున్నారని చౌదరి వెల్లడించారు. ఇప్పుడు సిపిఐ(యం), కాంగ్రెస్ పార్టీల మద్దతుదార్లు, కార్యకర్తలు వెళ్ళి తమ పనులు తాము చేసుకొని, తమ జీవనోపాధిని సంపాదించుకోకుండా, తమ దుకాణాలు తెరిచి, వ్యాపారం చేసుకోకుండా బిజెపి దౌర్జన్యకారులు అడ్డుకుంటున్నారు. వారు ప్రతిపక్షాల వారిని భౌతికంగా హత్య చేయకపోవచ్చు. కానీ వారిని ఆర్థికంగా నాశనం చేస్తున్నారు. మార్చి 16వ తేదీ నాటికి, వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి వ్యతిరేకంగా 2000 పైగా కేసులు నమోదయ్యాయి. ఇంత జరుగుతున్నా పోలీసులు నిలబడి చోద్యం చూస్తున్నారు. దాడులను ప్రతిఘటిస్తున్న వారిని మాత్రం అరెస్ట్ చేస్తున్నారని జితేంద్ర చౌదరి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ ప్రభుత్వానికి వ్యతిరేకత ఉన్నప్పటికీ, విజయం సాధించే విధంగా బిజెపి పథకాలు రచించింది. ప్రతిపక్ష పార్టీల గొంతుకలను అణిచివేయడం ద్వారా ప్రజాస్వామిక క్రమాన్ని బలహీనపరిచేందుకు పాలకపార్టీ తెగబడింది. అందుకు పాల్పడిన బెదిరింపు ధోరణులు, హింసాత్మక చర్యలే ప్రభుత్వం పట్ల వ్యతిరేకతకు గల కారణాల్లో ప్రధానమైనది. ఎన్నికల్లో బిజెపి, ఐపిఎఫ్‌టి కూటమి 2018లో సాధించిన (మొత్తం 60 సీట్లకు 44 సీట్లు) విజయానికి పూర్తి భిన్నంగా ఇప్పుడు కేవలం 33 సీట్లలో మాత్రమే విజయం సాధించింది. త్రిముఖ పోటీ జరిగినందునే తమకు అనుకూలమైన ఫలితాలొచ్చాయని బిజెపి నేతలే ఒప్పుకున్నారు. కొన్ని గిరిజనేతర నియోజకవర్గాల్లో టిఐపిఆర్‌ఎ ఓట్లు చీల్చింది. అలా జరగనట్లయితే ఐదు నుండి ఆరు స్థానాలను తాము లెఫ్ట్-కాంగ్రెస్ కూటమి చేతిలో కోల్పోయేవారమన్నది బిజెపి ప్రతినిధి మాట.ఎన్నికల అనంతరం జరిగిన హింస స్వభావరీత్యా గతంకన్నా భిన్నంగా ఉంది. బిజెపి ఈసారి భౌతికంగా కంటే ప్రతిపక్ష పార్టీల మద్దతుదారులు, కార్యకర్తల జీవనోపాధిని లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడిందని వామపక్ష రాజకీయ పరిశీలకుడు, సీనియర్ జర్నలిస్ట్ రాహుల్ సిన్హా అభిప్రాయపడ్డారు. మొదటి ఐదు సంవత్సరాల్లో ఎక్కువగా భౌతిక దాడులు చేశారు. ఇరవై ఐదు మంది వామపక్ష పార్టీల కార్యకర్తలు, మద్దతుదారులు హత్యగావించబడ్డారు. ప్రతిపక్ష పార్టీల మద్దతుదారులే వేల సంఖ్యలో దాడులకు గురయ్యారు. వారి పార్టీల కార్యాలయాల్ని ధ్వంసం చేశారు. ఇళ్లను తగులబెట్టారు. ఈసారి ప్రజల జీవనోపాధిని లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారు.ఒకరికి రబ్బర్ తోట ఉ ందనుకోండి. ఆ తోటను ధ్వంసం చేస్తారు. లేకుంటే ఆటో రిక్షా లేదా దుకాణం లేదా ఏదైనా చిన్న వ్యాపారం. వేరే ఎలాంటి వనరులు లేకుండా...ఒకవేళ వ్యవసాయం చేయడానికి మోటార్ పంపుసెట్టు ఉంటే దాన్ని ఎత్తుకెళ్లి పోతారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు తమ ఇళ్ళకు తాము రావడానికి పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేసినట్టు అనేకమంది తెలిపారు. జీవనోపాధిని పునరుద్ధరించుకుని, మళ్ళీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనకుండా భయపెట్టి ప్రజల్ని అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. దాంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఘోరంగా దెబ్బతిన్నది.

ప్రస్తుత బిజెపి పాలనలో ఉన్నంత భయానకమైన పరిస్థితులు... సిపిఎం పాలనా కాలంలో లేవని త్రిపుర రాష్ట్ర పిసిసి కార్యదర్శి హిమాన్షుకర్ చెప్తున్నారు. నాడు (సిపిఎం పాలనలో) ప్రతిపక్ష పార్టీ రాజకీయ కార్యకలాపాలు నిర్వహించుకునేది. తన అభిప్రాయాన్ని వినిపించేది. కానీ ఇప్పుడు ఒక పథకం ప్రకారం ప్రతిపక్షాల నోరు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారు.

**కేంద్ర బృందం సందర్శన**

హింసాయుత దాడులు ఏ మాత్రం తగ్గకుండా కొనసాగుతున్న పరిస్థితుల్లో...వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో ఏర్పడిన ఒక నిజనిర్ధారణ బృందం రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులతో కలసి...దాడులు జరిగిన ప్రాంతాల్ని సందర్శించింది. ''వారు (బిజెపి వారు) గ్రామాల్లోకి ప్రవేశించి, ఎన్నికల ప్రచారంలో, ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న సిపియం కార్యకర్తల్ని గుర్తించి, వారి ఇళ్ళను ధ్వంసం చేశారు. నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే మీకు కూడా ఇదే గతి పడుతుందని ఇరుగు పొరుగునూ బెదిరించారు. ఇది నిరంతరం కొనసాగుతూనే ఉంది. కానీ పోలీసులు వారి చేతిలో కీలుబొమ్మలుగా మారిపోయారు. ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడానికి కూడా వారు భయపడుతున్నారు" అని నిజనిర్ధారణ బృందం సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు బికాస్ రంజన్ భట్టాచార్య చెప్తున్నారు.

ఆఖరికి పార్లమెంటరీ బృందాన్ని కూడా విడిచి పెట్టలేదు. సెపాహిజాల జిల్లా లోని నేహాల్ చంద్రనగర్‌లో ఈ బృందం దాడికి గురైంది. ఎంపీలను, ఎన్నికైన శాసనసభ్యులనే ఈ విధంగా బెదిరిస్తే, సామాన్య ప్రజానీకం పరిస్థితి ఎలా ఉ ంటుందో ఊహించవచ్చు. బెదిరింపులతో వారు ప్రజల నోళ్ళు నొక్కేస్తున్నారు. ఇలాంటి పరిస్థితి ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని భట్టాచార్య అంటున్నారు.

మొదట ఈ విషయాన్ని పార్లమెంటులో లేవనెత్తాలనుకున్నప్పటికీ, దీనివలన ఎలాంటి ఉపయోగం ఉండదని భట్టాచార్య భావించారు. ఇది రాష్ట్రానికి సంబంధించిన సమస్యని బిజెపి అంటుంది కాబట్టి దీనిని పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. ఈ భయానక వాతావరణాన్ని ప్రతిఘటించడానికి ప్రజల్ని ఐక్యం చెయ్యడమే ఏకైక పరిష్కారమని ఆయన అభిప్రాయపడ్డారు. "త్రిపురలో చెలరేగుతున్న హింస హద్దులు దాటుతోంది. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన కొద్ది రోజులకే వెయ్యికి పైగా హింసాత్మక సంఘటనలు నమోదయ్యాయి. బిజెపి ప్రభుత్వ మద్దతుదార్లు రాష్ట్రంలో భారీ విధ్వంసక చర్యలకు పాల్పడుతున్నారు. ప్రతిపక్ష పార్టీల సానుభూతిపరుల్ని లక్ష్యంగా చేసుకొని నేరగాళ్లు అనాగరిక దాడులకు పాల్పడుతున్నారు. భారీ సంఖ్యలో గృహాలు, ఆస్తులు ధ్వంసం చేస్తున్నారు. దహనం చేస్తున్నారు." అని సిపిఎం రాజ్యసభ సభ్యుడు వి.శివదాసన్ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్‌కు మార్చి 11న రాసిన లేఖలో పేర్కొన్నారు.

# గాలి వాన



ఎన్నో కన్నీళ్లు, ఎంతో శ్రమ
ఎరువుగా వేసి పెంచుకున్న కుసుమం
ఒక్క లీకు పురుగుతో
పూయకుండానే నేల రాలింది
పరిమళం మట్టిపొరల్లో బొందపెట్టబడింది
చుట్టూ చెదపురుగులే చేరిపోయి
వ్యవస్థ కాండాన్ని కసిదీరా పీల్చేస్తుంటే
కలలు గిడసబారక ఏం జేస్తాయి?

ప్రతిదీ డబ్బుతోనే కొనగలమనే
అహంకారం వాడిదైతే
ప్రతిదీ అమ్మకానికే పెట్టగలం
అన్న అమాయకత్వం
ఆత్మాభిమానంలేని గొర్రెలదైతే

గెలుపులన్నీ ప్రాణపసలేని
తోలు తిత్తులుగాను
పరీక్షలన్నీ జీవితాల్ని తలకిందులు చేసే
చిత్తు కాగితాల్లానూ మిగిలిపోతాయి

మనుషులెప్పుడో మాయమైపోయి
నోట్ల కట్టల కిందపడి
మరణిస్తున్న నీతి సూత్రాలు
దారప్పోగుల్లా తెగిపోతున్న భవిష్యత్తు
కలలు

కొనీ కొనీ వాడు కొండంత
పెరిగిపోతూనే వుంటాడు
అమ్ముకునీ అమ్ముకునీ
నీ ఒంట్లో అవయవాలు కూడా
మిగలని బేరానికి బలై
నువ్వే భూస్థాపితమైపోతావు

ప్రతిదీ అమ్మకపు సరుకైనచోట
జీవితాశల పున్నాగ పూలూ
లీకుల ఈదురుగాలికి
నేలరాలిపోతుంటాయి
ప్రతిదీ కొనగలమనే
ధీమా పరుచుకున్నచోట
మన వ్యక్తిత్వాలతో పాటు
మన ఒంట్లోని అవయవాలు కూడా
అంగడి సరుకులై
మన బతుకులే నిత్యం
ఓడిపోతూ వుంటాయి

అయినా, ఆఖరి ఆశల పూలనూ
నిలువరించగలిగే
ఇంకా కొన్ని పిడికిళ్లు
గాలిలోకి లేచే వున్నాయి
వందగొడ్లను తిన్న రాబందు కూడా
క్షణాల్లో రాలిపోయే గాలివానొకటి
రూపుకడుతూనే వుంది

**- చిత్తలూరి కవిత్వం**

## నూతన బస్ సర్వీస్ లో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీ, ఆర్టీసీ జోన్ చైర్ పర్సన్ పద్మావతి



గన్నవరం ప్రజాపాలన ప్రతినిధి: ఆర్టీసీ పురోభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ తెలిపారు. శనివారం స్థానిక ఆర్. టి. సి బస్టాండులో గన్నవరం నుండి హైదరాబాద్ కు నూతన బస్ (బి హెచ్ఇ ఎల్ ) సర్వీస్ లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల వల్లనే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు తక్కువ ఖర్చుతో రవాణా సేవలు అందుతున్నాయని చెప్పారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీలో కొత్త బస్సులను తీసుకు రావడంతో పాటు మారుమూల పల్లెలకు సైతం బస్సులు వెళ్లేలా చర్యలు తీసుకున్నారని వివరించారు. గన్నవరం ఆర్టీసీ డిపో వల్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలకు బస్సు సర్వీసులు నడపడం వలన ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. డిపో అభివృద్ధికి కార్మికులు, అధికారులు అవసరమైన కృషి చేయాలన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అవసరాలను తీర్చేందుకు సీఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారని విజయవాడ ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ తాతనేని పద్మావతి పేర్కొన్నారు. విజయవాడ జోన్లో గన్నవరం డిపోకు ప్రత్యేక గుర్తింపు ఉందని, దానిని కాపాడేందుకు కార్మికులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రతిరోజు రాత్రి 9 గంటలకు హైదరాబాద్ బీహెచ్ఈఎల్ కు బస్సు సర్వీస్ నడుస్తుందని డిపో మేనేజర్ శివాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జూన్ 2, గిడుగు వెంకటేశ్వరరావు, జిల్లా ప్రజా రవాణా అధికారి, (ఏలూరు, కృష్ణ.) ఎన్వీఆర్ వరప్రసాద్, గన్నవరం ఎంపీపీ అనగాని రవి, జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి పాలన నిరుద్యోగులకు శాపం

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 2 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యల పై నారా లోకేశ్ చేస్తున్న పోరాటానికి ప్రజలంతా మద్దతు తెలుపుతున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌గీచార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. ఆదివారం నాడు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల ముందు జగన్ రెడ్డి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారని, కానీ నాలుగేళ్ల నుంచి ఒక్క జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని డా.చదలవాడ మండిపడ్డారు. జాబ్ కేలండర్ పై వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపటం లేదని ప్రశ్నించారు?. 5 వేల వాలంటీర్ ఉద్యోగాలతో యువత భవిష్యత్తు పాడు చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 6 లక్షల మంది ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నారని ఉద్యోగాలు లేక వారంతా నిరుద్యోగులుగా మారారని డా.చదలవాడ తెలిపారు. దీనికి కారణం జగన్ రెడ్డి చేతకాని పాలన కాదా అని నిలదీశారు? వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థ నాశనం అయ్యిందని, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా టీచర్లు లేరని డా.చదలవాడ మండిపడ్డారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో విదేశీ విద్య పథకం ద్వారా పేద విద్యార్థుల విదేశాల్లో చదువుకునేవారని జగన్ రెడ్డి దాన్ని నిర్వీర్యం చేశారన్నారు. రాష్ట్రంలో లక్షల మంది విద్యార్థులు డిగ్రీ, ఇంజనీరింగ్,డీఎస్సీ,బీఈడీ చేసి ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారడం జగన్ రెడ్డి చేతకాని పాలనకు నిదర్శనమన్నారు. జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల అమరావతి ఆగిపోయింది, పోలవరాన్ని పాతిపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డిని గద్దె దింపి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు యువత, విద్యార్థులు,మహిళంతా ఎదురు చూస్తున్నారని డా.చదలవాడ అన్నారు. దుర్మార్గపు పాలనను గద్దె దించి స్వర్ణాంధ్ర నిర్మాణం కోసం ప్రజలంతా పోరాటం చేసి చంద్రబాబు నాయుడిని గెలిపించాలని డా.చదలవాడ ప్రజలను కోరారు.

## పి.టి.ఉష రాజ్యసభ మెంబర్ కి ఆంధ్రప్రదేశ్ అట్లాంటిక్ అసోసియేషన్ తరపున సత్కారం




విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి: ఆకుల హైమ ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ ఆధ్వర్యంలో పి.టి.ఉష రాజ్యసభ మెంబర్ కి ఆంధ్రప్రదేశ్ అట్లాంటిక్ అసోసియేషన్ తరపున సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. పి.టి.ఉష మాట్లాడుతూ విజయవాడలో సింథటిక్ రన్నింగ్ ట్రాక్ లేకపోవడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించిందని, సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని నేను విన్నవిస్తున్నానని తెలిపారు. పి.టి.ఉష భర్త శ్రీనివాసన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో క్రీడాకారులకు సరైన సౌకర్యాలు లేవని మీడియా వారు ఈ విషయమై క్రీడా శాఖ మంత్రి, క్రీడా శాఖ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకురావడం ద్వారా సమస్య పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు నాగలక్ష్మి బిజెపి నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, వివిధ స్పోర్ట్స్ అసోసియేషన్ మెంబర్స్ 50 మంది పాల్గొన్నారు.

## మహిళా సాధికారతలో దేశంలోనే అగ్రగామి వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : మహిళా సాధికారతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. కొత్త రాజరాజేశ్వరిపేటలో ఆదివారం జరిగిన వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఇసరపు దేవితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆడపడుచులతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా వైఎస్సార్ ఆసరా పథకానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. వడ్డీతో కలిపి మొత్తం సుమారు రూ. 26 వేల కోట్లు చెల్లించేలా పథకానికి కేటాయింపులు జరిపారని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నాలుగో విడత ఆసరా విడుదలకూ ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కేటాయింపులు ప్రతిపాదించారని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని రోజువారీ అవసరాలకు వినియోగించకుండా.. పెట్టుబడి సాయంగా వ్యాపారాలను ప్రారంభించాలని సూచించారు. తద్వారా తమ కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసుకోవాలని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తే.. జగనన్న ప్రభుత్వం మాత్రం పేదల పక్షాన నిలబడిందని మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. తెలుగుదేశం గత ఐదేళ్ల అరాచక పాలనను నేటికీ ప్రజలు మర్చిపోలేదన్నారు. 2019 తర్వాత జరిగిన పలు ఎన్నికలో అభ్యర్థులు లేక భయపడి పారిపోయిన తెలుగుదేశం.. ఇవాళ బీరాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. కనుక ఎన్నికలకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నా.. టీడీపీకి ఓటు వేయడానికి ప్రజలు మాత్రం సిద్ధంగా లేరన్నారు. తెలుగుదేశానికి మరోసారి తగిన రీతిలో గట్టిగా బుద్ధి చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు. అనంతరం పొదుపు సంఘాల మహిళలకు మెగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సృజనా, సీడీఓ జగదీశ్వరి, నాయకులు ఇసరపు రాజా రమేష్, భోగాది మురళి, చెన్నకేశవరెడ్డి, చెన్నారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రేమ్, కాళ్ల శ్రీను, బాల, భాగ్యలక్ష్మి, చిట్టెమ్మ, రజియా, దుర్గాప్రసాద్, కనకారావు, దుర్గారావు, పొదుపు సంఘాల మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుద్యోగుల భవిష్యత్తును నాశనం చేస్తున్న జగన్



నరసాపురం, ఏప్రిల్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) : తాను అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పి నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేశారని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు విమర్శించారు. స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పొత్తూరి రామరాజు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జనవరి 1వ తేదీన జాబ్ క్యాలెండరు విడుదల చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ యువతను నమ్మించి మోసం చేశారని గత నాలుగేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోగా కొత్తగా పరిశ్రమలు రాక ఆంధ్ర రాష్ట్రంలో నిరుద్యోగులు తీవ్ర కలత చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి అందే స్వయంఉపాధి సహకారం లేక రాష్ట్రంలో యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు 5 సంవత్సరాల పరిపాలనలో యువతకు 5.13 లక్షల ఉద్యోగాలు కల్పించారని వైసిపికి చెందిన దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి అసెంబ్లీలో తెలిపారని ఆయన గుర్తు చేశారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో రెండుసార్లు డీఎస్సీ నిర్వహించి యువతకు 18 వేల ఉద్యోగాలు ఇవ్వగా నేడు ప్రతీఏటా మెగా డీఎస్సీ అని ప్రగాల్భాలు పలికిన జగన్ రెడ్డి ఒక్క టీచర్ ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత యువత భవిష్యత్తును కాలరాసి సరైన ఉద్యోగాలు కల్పించకపోగా వారిని మాంసం దుకాణాలలు, చేపల మార్కెట్లలో అమ్ముకునే వారిగా తయారు చేశారని బ్రాందీ షాపులలో సీసాలు అమ్ముకునేవారిగా చేసి నిరుద్యోగుల బంగారు భవిష్యత్తును నాశనం చేశాడని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కొల్లు పెద్దిరాజు, అధికారి అనంతరామారావు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, సంకు భాస్కర నాయుడు, ముస్కాడి రవి, కొలచన పద్మ, బస్వాని నాగమణి, బొమ్మి రాజేశ్వరి, తాడివాడ రమేష్, ఉద్దగిరి అచ్యుతరామయ్య, బర్రె మురళి, మల్లాడి మూర్తి, గ్రంధి నాయుడు, షాన్వాజ్ ఖాన్, శృంగార కవి శ్రీనివాసు, దొంగ పద్మారావు, కడిమి ప్రవీణ్ కుమార్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గతి తప్పుతున్న మనిషిని సవ్యంగా నడిపించేది సాహిత్యమే...

**'కవిమిత్రుల కలయిక' కార్యక్రమంలో వక్తలు**




గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి : సాహిత్యం సమాజాభివృద్ధికి, దేశ పురోగతికే కాకుండా సమాజంలో పలు రుగ్మతలను రూపుమాపుతుందని ప్రముఖ నాటక రచయిత కావూరి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఉదయం బ్రాడీపేట ఎస్ హెచ్ ఒ హాలులో నవ్యాంధ్ర రచయితల సంఘం గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 'కవిమిత్రుల కలయిక'లో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనం – పుస్తక సమీక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కావూరి సత్యనారాయణ మాట్లాడుతూ– తెలుగు సాహిత్యంలోవున్న ప్రక్రియలు మరే ఇతర భాషలో లేవని, సమాజంలో కవికి, రచయితకు వున్న ప్రాధాన్యత ఎప్పటికీ అజరామరమేనని అన్నారు. ప్రముఖ రచయిత డా భూసురుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ–అమ్మభాష తెలుగు విశ్వజనీనమైనదని, తెలుగుభాషలో వున్న గొప్పదనం, తియ్యదనం మరేభాషలో లేదన్నారు. తెలుగులో రచనలు చేస్తున్న కవులు గర్వంగా భావించాలన్నారు. కృష్ణదేవరాయలు వంటి రాజులు కవులకు పెద్దపీట వేశారన్నారు. మనిషి గతి తప్పుతున్నవేళ సాహిత్యమే మరలా మనిషిని మంచి మనిషిగా మార్చగలుగుతుందన్నారు. లెనిన్ శ్రీనివాస్ రచన 'కలలు చెదిరిన కళ్ళు' కవితా సంపుటిని కవి జానీబాషా సమీక్షించారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో ఉత్తమ కవిత చదివిన రేపల్లె రాజకృష్ణను నగదు, ప్రశంసాపత్రం, శాలువాతో నిర్వాహకులు సత్కరించారు. సభకు అధ్యక్షత వహించిన నవ్యాంధ్ర రచయితల సంఘం గుంటూరుజిల్లా అధ్యక్షులు డా తూములూరి రాజేంద్రప్రసాద్ ప్రతినెలా చివరి ఆదివారం 'కవిమిత్రుల కలయిక' కార్యక్రమం జరుపుతున్నట్లు వివరించారు. కవి సమ్మేళనంలో పింగళి భాగ్యలక్ష్మి, బండారు సురేష్ బాబు, సుభాష్ చంద్రబోస్, లెనిన్ శ్రీనివాస్, బి.సత్యనారాయణ, బి. జనార్ధనరెడ్డి, మన్నవ వెంకట గురువు, కె. విజయ్ కుమార్ డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని బండికల్లు జమదగ్ని పర్యవేక్షించారు.

## ల్యుమినస్ పవర్ టెక్నాలజీస్ నుంచి ఐకాన్, హైకెపాసిటీ ఇన్వెర్టర్ శ్రేణి




గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: పవర్ బ్యాకప్, రెసిడెన్షియల్ సోలార్ స్పేస్‌లో నమ్మకమైన బ్రాండ్ ల్యుమినస్ పవర్ టెక్నాలజీస్ తమ పూర్తి సరికొత్త శ్రేణి ఫ్యూచరిస్టిక్ ఉత్పత్తులను రాబోయే వేసవి కోసం విడుదల చేసింది. స్మార్ట్, సేఫ్, ఇంధన సామర్థ్యం కలిగిన సస్టెయినబల్ ఉత్పత్తులతో వినియోగదారులను ఆనందపరచాలనే కంపెనీ నిరంతర ప్రయత్నాలలో భాగంగా ఈ ఆవిష్కరణ జరిగింది. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ల్యుమినస్ పవర్ టెక్నాలజీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్–మాన్యుఫాక్చరింగ్ అండ్ గ్లోబల్ సప్లయ్ చైన్ రాజీవ్ గంజు మాట్లాడుతూ, ఈ సీజన్‌లో వినియోగదారులను ఆకట్టుకునేందుకు తాజా శ్రేణి పవర్ బ్యాకప్ ఉత్పత్తులు ఐకాన్ శ్రేణి, హై కెపాసిటీ ఇన్వర్టర్ శ్రేణిని వ్యూహాత్మకంగా గృహ, వాణిజ్య విభాగాల అవసరాలను తీర్చేందుకు అందిస్తున్నామని అన్నారు.

## టీడీపీ ముస్లిం మైనార్టీ నేత ఇబ్రహీం కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సాయం అందించిన డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 2 (ప్రజాపాలన ప్రతినిధి): ముస్లిం మైనార్టీ నిధుల దుర్వినియోగం పై వైసీపీను ప్రశ్నించిన ఇబ్రహీంను హత్య చేయడం దుర్మార్గం అన్నారు. నరసరావుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ.....ముస్లిం మైనార్టీ,టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఇబ్రహీం కుటుంబానికి అండగా ఉండటాన్ని చదలవాడ అభినందించారు. చనిపోయిన ఇబ్రహీం కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఇప్పుడు అందించిన ఆర్థిక సాయం చాలా చిన్నదని భవిష్యత్తులో ఇంకా పార్టీ తరఫున ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక ఇబ్రహీం కుటుంబానికి ఇంటి స్థలం,కుటుంబంలో ఒకరికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తామని డా??చదలవాడ హామి ఇచ్చారు. ఇబ్రహీం హత్యకు పాత్రధారులైన బాబు,బాలాజీ గౌడ్ లను అరెస్ట్ చేసిన పోలీసులు హత్యకు సూత్రధారులను ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఇబ్రహీం హత్యలో వైసిపి ప్రమేయం లేకపోతే హత్య జరిగిన వెంటనే ప్రెస్ మీట్ పెట్టి గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్టు హత్యతో నాకు సంబంధం లేదని ప్రెస్ మీట్ పెట్టి చెప్పడం హత్య రాజకీయాలకు నిదర్శనమన్నారు. డీఎస్పీ ప్రకటించిన 25 లక్షల రూపాయల నష్ట పరిహారం ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందనివ్వకుండా ఇబ్రహీం కుటుంబం పై కక్ష సాగిస్తున్నారని డా.చదలవాడ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పైన,పోలీస్ యంత్రాంగం పైన ఇబ్రహీం హత్యలో న్యాయం చేస్తారని టీడీపీకి నమ్మకం లేదని టిడిపి లీగల్ సేల్ సభ్యుల సహకారంతో కోర్టులో ప్రైవేటుగా కేసు వేసి న్యాయాన్ని గెలిపించి దోషులకు శిక్ష పడేలా చేస్తామని అరవింద్ బాబు ఇబ్రహీం కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కడియాల రమేష్,కొల్లి బ్రహ్మయ్య,మన్నన్ షరీఫ్,మీరవాలి,మాబు,బడే బాబు,కరిముల్లా,ఖాసీం పీర,మాదిన రసూల్,షేక్ రఫీ,ఎం ఐ ఎం మస్తాన్ వాలి,కరిముల్లా, గోదా జాన్ పాల్ టీడీపీ నాయకులు,కార్యకర్తలు, ఇబ్రహీం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జనసేనతోనే అభివృద్ధి సాధ్యం: బొమ్మిడి నాయకర్

నరసాపురం, ఏప్రిల్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజా సమస్యలపై



పోరాటమే లక్ష్యంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా 19 వ రోజు ఆదివారం పట్టణంలోని 2 వ వార్డులో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయక పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలతో కలిసి వార్డులోని ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ఆయా సమస్యలపై జనసేన పార్టీ ప్రభుత్వంతో పోరాడుతుందని నాయకర్ వారికి భరోసా ఇచ్చారు. తమ ప్రాంతంలో త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలు సక్రమంగా లేవని ప్రజలు నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో గత నాలుగేళ్లుగా రాష్ట్రం అవినీతి, అధిక ధరలు, గంజాయి, డ్రగ్స్, ప్రతిపక్ష నేతలపై దాడులు అక్రమ కేసులతో ప్రథమ స్థానంలో ఉందని అభివృద్ధిలో మాత్రం అట్టడుగు స్థానంలో నిలిచిందని విమర్శించారు. రాష్ట్రంలో అవినీతిని రూపుమాపి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే జనసేన పార్టీతోనే సాధ్యమని రానున్న ఎన్నికలలో జనసేన పార్టీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కొల్లాటి గోపికృష్ణ, అంబటి అరుణ, గుబ్బల మార్రాజు, నిప్పులేటి తారకరామారావు, కౌన్సిలర్లు కొప్పాడి కృష్ణవేణి, తోట అరుణ, బొమ్మిడి సూర్య కుమారి, దూది బాబు, జక్కం బాలకృష్ణ , కూనపరెడ్డి రామకృష్ణ, బొమ్మిడి కృష్ణమూర్తి, కటకంశెట్టి సాయి,%అ%యాతం మహేష్, కొణిదెల బాబి, భూపతి బాలాజీ, భూపతి చిరంజీవి, మీసాల సోము, మీసాల రాంబాబు, కొల్లాటి ఆది, అడబాల నాని, ఓలేటి దేవి, పలువురు నియోజకవర్గ నాయకులు, జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలపై పెనుభారాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటి వరకూ మున్సిపాలిటీల్లో రూ.1,995 కోట్లు ఆస్తిపన్ను వసూలైందని, గతేడాది రూ.1,412 కోట్లు మాత్రమేనని తెలిపారు. అంటే రూ.583 కోట్లు అదనపు భారం పడిందని వివరించారు. దీంతోపాటు వేర్వేరు రూపాల్లో పన్నేతర ఆదాయం రూ.1,005 కోట్లు వచ్చిందని, చెత్తపన్ను రూపంలో 1.34 కోట్ల కుటుంబాల నుంచి రూ.112 కోట్లు అదనంగా వసూలు చేశారని పేర్కొన్నారు. పన్నుల వసూళ్ల మీద ఉన్న దృష్టి అభివృద్ధిపై లేదని పేర్కొన్నారు. స్థానిక సంస్థలను నీరుగార్చారన్నారు. ప్రజలపై మోపుతున్న భారాల తీరుపై అధికారపార్టీ ప్రజాప్రతినిధులే ఎదురుతిరుగుతున్నారని వివరించారు. జగనన్న ఇళ్లు నత్తనడకన సాగుతున్నాయని, టిడ్కో ఇళ్లు ఇవ్వడం లేదని, కట్టిన ఇళ్లు పాడైపోతున్నాయని వివరించారు. వేసవిలో మంచినీటి ఎద్దడిని తీర్చే యాక్షన్ ప్లాన్ ఇంతవరకు రూపొందించలేదని, విద్యుత్ సర్దుబాటు ఛార్జీలనూ నెలనెలా మోపుతున్నారని తెలిపారు.

## హనుమత్ సీతారామచంద్ర లక్ష్మణ స్వామి వారి క ళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఏప్రిల్ 2 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ పరిధిలోని చెరువు బజార్ నందు హనుమత్ సీతారామచంద్ర లక్ష్మణస్వామి కళ్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహో త్సవంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పా ల్గొన్నారుఈ సందర్భంగా వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, కౌన్సిలర్ తన్నీరు నాగేంద్ర మాట్లాడుతూ స్థానిక చె రువు బజార్ నందు చిన్న రామాలయం పునర్నిర్మాణానికి ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉద యభానుకృషితో తిరుమల తిరుపతి దేవస్థానం మరి యు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింద ని అన్నారు. ఉదయభానుతమ వంతు విరాళంగా ఈ దేవాలయం నందు స్వామి వారి ప్రతిష్ట మహోత్సవా నికి 2 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తె లిపారు,వారి వియ్యంకులైన చిట్యాల గ్రామ నాయకు లు మారెళ్ళ పుల్లారెడ్డి ఇటీవల కాలంలో జరిగిన ప్ర తిష్ట మహోత్సవనికి వచ్చిన భక్తులకు 7 లక్షల రూపా యలతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జ రిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మా ప్రాంత ప్రజ లు తరఫున ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,తా ల్లు రు వెంకటేశ్వర్లు,వేముల విజయ్, ఆలయ కమిటీ స భ్యులు, తదితరు ముఖ్య నాయకులు పాల్గొన్నా రు.

### బాడీ బిల్డింగ్ మిస్టర్ ఇండియా కు సెలెక్ట్ అయిన విద్యార్థి నటుకుల కోటిని అభినందించిన శ్రీరామ్ రా జగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట ఏప్రిల్ 2 ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలో బూధవాడ గ్రామానికి చెందిన నటుకుల పు ల్లయ్య కుమారుడు నటుకుల కోటి పశ్చిమగోదావరి జిల్లా ఉండి భీమవరంలో ఈనెల 30 వ తేదీన జరి గిన మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలలో 65 కేజీల విభాగంలో ప్రథమ స్థానం, ఓవరాల్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా టిడిపి జా తీయ కోశాధికారి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇ న్చార్జి శ్రీ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యని వారి గృ హంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా తాతయ్య బాడీ బిల్డింగ్ మిస్టర్ ఆంధ్ర పోటీల్లో ప్ర థమ స్థానం, ఓవరాల్ చాంపియన్షిప్ పొందుకొని మే నెలలో విశాఖపట్నంలో జరిగే మిస్టరీ ఇండియా కాం పిటేషన్ కు సెలెక్ట్ అయిన కోటి ని శాలువాతో సన్మా నించి, అభినందించి రాష్ట్ర, జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ప్రశంసించారుఈ కార్యక్రమంలో బూధవాడ గ్రామ మాజీ సర్పంచ్ పొట్ట పొంగు బాబురావు, నియోజకవర్గ తెలుగు రైతు అ ధ్యక్షులు కానూరి కిషోర్ బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పద్మనాభం సుబ్బారావు, బూ దవాడ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుగులో తు సోమ్ల నాయక్, షేర్ మహమ్మద్ పేట గ్రామ తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ సుభాని పాల్గొన్నారు.

### జై భీమ్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ ఏప్రిల్ 2 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్ లో నూతనంగా ఏ ర్పాటు చేసిన జై భీమ్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ను శాస నమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కు మార్ ఆదివారం ప్రారంభించి, నిర్వాహకులకు శుభా కాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక వై ఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కల్తీ మాంసం విక్రయాలపై చర్యలు తీసుకోవాలి



గోకవరం ప్రజాపాలన ఏప్రిల్ 2:మండల కేంద్రమైన గోకవరం లో కల్తీ మేక మాంసం విక్రయిస్తున్నారని పలుమార్లు సొసైటీ అధ్యక్షులు సత్తిబాబు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని సొసైటీ అధ్యక్షులు గాజింగ సత్తిబాబు ఆధ్వర్యంలోగోకవరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ గా వెళుతూ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గాజంగ సత్తిబాబు మాట్లాడుతూ గోకవరం మెయిన్ స్కూల్ పక్కనే కల్తీ మాంసం విక్రయిస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం గమనార్ధము సొసైటీ అధ్యక్షులు గాజింగ సత్తిబాబు సత్తిబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మట్టల ఆదివారం



గుడివాడ : క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే మానికొమ్మల (మట్టల) ఆదివారాన్ని స్థానిక ఏలూరురోడ్డు, కోతిబొమ్మ సెంటర్, రైల్వేస్టేషన్ రోడ్డులోని మౌంట్ కార్మెల్ చర్చి, చిన్న తేరేజమ్మ, సియస్ఐ దేవాలయంలలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం స్థానిక ఏలూరు రోడ్డులోని మౌంట్ కార్మెలమాత(ఆర్సిఎం)దేవాలయం నుండి నాగవరపాడు వరకు, గుడ్మెన్ పేటలోని ఆర్సిఎం-2 బాపూజీ నగర్ నుండి దేవాలయం వరకు, సియస్ చర్చి నుండి నెహ్రూచౌక్ వరకు ఆర్సియం, సియస్ఐల ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు మట్టలను పట్టుకుని యూదులరాజుకు జయహో అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపులు నిర్వహించారు. అనంతరం గుడివాడ 1,2 విచారణకర్తలు ఫాదర్ గుజ్జులమైకేల్, ఫాదర్ మందపాటి లూయిస్, ఫాదర్ రవికాంత్, బిషప్హాస్ ఫాదర్ బూరగ వినోద్లు దివ్య పూజబలులను అర్పించారు. సియస్ఐ చర్చి పాస్టర్లు కమల్సుధాకార్, రోహిత్పాల్లు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ లోకరక్షకుడైన క్రీస్తు దేవుడు మానవుల పాపవిమోచనానికి తన రక్తాన్ని చిందించే ఆఖరి గడియలలో యోరుషలేము ప్రజలు ఆయనను స్తుతిస్తూ క్రీస్తు దేవుడ్ని శిలువు వేసే ముందు యోరుషలేము పురవీధులలో యూదుల రాజుకు జయహో అంటూ రోడ్డుకు ఇరువైపులా మట్టలతో ఆయనను స్తుతించారన్నారు. అనంతరం ఏసుప్రభువును రాజుగా కొనియాడుతూ భక్తులు నినాదాలు చేసినట్లు సువార్తలో ప్రకటించారన్నారు. అందువలనే నేడు ప్రపంచంలో యోరుషలేముకు ప్రత్యేక స్థానం కలిగిందన్నారు. నేడు మానవాళి సంక్షేమం కోసం లోకరక్షకుడైన క్రీస్తు దేవుడ్ని స్తుతించేందుకు గుడ్ఫ్రైడే ముందు వచ్చే ఆదివారాన్ని పవిత్ర ఆదివారంగా భక్తులు కొనియాడతారన్నారు. 40 రోజులు శ్రమల కాలం ఈ ఆదివారంతో ముగుస్తుందన్నారు. మిగిలిన ఐదు రోజులు దేవాలయాల్లో ఎంతో పవిత్రంగా ప్రార్ధనలు నిర్వహించటం క్రైస్తవుల ఆచారమన్నారు. అనంతరం గుడ్ప్రైడ్ రోజు ఏసుక్రీస్తును శిలువపై కొట్టడం ద్వారా ప్రపంచ మానవాళికి వారు చేసిన తప్పిదాలు మన్నించబడతాయన్నారు. అందుకే పాపుల పరిహారార్ధం ఏసు శిలువలో మరణం పొంది ప్రజలను రక్షించారన్నారు. ఈ కార్యక్రమములో కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, ఇంటి సామిదాసు, కారే శ్రీనివాసరావు, వంగా ఆనంద్, రెబ్బా బాలరాజు, సబాస్టియన్, క్రీస్తురాజు, అంతోని, ఉచ్చుల స్వామిదాసు, భాస్కర్, విజయరాజు, సిస్టర్స్, మరియదళ సభ్యులు, ఉపదేశులు, సియస్ఐ కమిటి సెక్రటరీ డా॥ సుధాకర్బాబు, సభ్యులు గూడపాటి దేవిడ్రాజు, కోరపాటి ఆనంద్, గుజ్జుల కిషోరుకుమార్, పులి అమాత్యసాగర్, పి.భూషనరాజు, డి.కమలకుమారి, ప్రసన్న, సుభాషిని, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నాని రాజకీయల్లో బ్రోకరు, అభివృద్ధిలో పెద్ద జోకర్ : మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : మాజీ మంత్రి కొడాలి నాని రాజకీయల్లో బ్రోకరుగా మాట్లాడుతూ, గుడివాడ అభివృద్ధి విషయంలో మాత్రం పెద్ద జోకరుగా మాటాడుతూ గుడివాడ ప్రజలను మోసం చేస్తున్న నీకు త్వరలోనే చూక్కులు చూపిస్తారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో రావి మాట్లాడుతూ మన రాష్ట్రని నేడు గంజాయి రాష్ట్రంగా మార్చిన జగన్మోహనరెడ్డి ప్రభుత్వనికి ప్రజలు బుద్ధి చేపేందుకు సిద్ధంగా ఉనరన్నారు. మాజీ మంత్రి కొడాలి నాని తన స్వర్ధం కోసం యువతను గంజాయికి బానిసలుగా చేసి ఉపయోగించుకుంటునరని విమర్శించారు. ఇటివల విశాఖపట్నంలో జరిగిన పారిశ్రామిక వేత్తల సదస్సులు కోట్ల రూపాయలు ఎన్ఓసి చేపించుకుని ఇన్వెస్టర్లు అందరిని మోసం చేస్తూనరన్నారు. ఈరోజు రాష్ట్రం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉందని, గుడివాడకి నాలుగు సార్లు శాసనసభ్యుడిగా గెలిచి ఏ అభివృద్ధి చేయలేని ఎమ్మెల్యే మాజీ మంత్రిగా ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక కొడాలి నాని మాత్రమేనన్నారు. రాష్ట్రంలో యువతకు జాబ్ రావలంటే బాబు రావలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ ముజాహిద్, టిడిపి పట్టణ,రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, గోవాడ శివా, కంచర్ల సుధాకార్, నీరుడు సురేష్, అడుసుమిల్లి శ్రీనివాసరవావు, వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, తాడంకి మరియదాసు, జెబిన్, షేక్ జానీషరీఫ్, యార్లగడ్డ సుధారాణి. అసిలేటి నిర్మల, నాగరాజు, తదితరలు పాల్గొన్నారు.

## తెదేపా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



భీమవరం, ఏప్రిల్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం పట్టణ తెలుగుదేశంపార్టీ నూతన కార్యవర్గ ప్రథమ సమావేశాన్ని ఆదివారం స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు, నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతా రామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ భీమవరం పట్టణ తెదేపా కార్యవర్గ కమిటీలో పదిమంది సభ్యులను ఎంపిక చేయడం జరిగిందని కమిటీ అధ్యక్షునిగా ఇందుకూరి సుబ్రహ్మణ్యంరాజు, ఉపాధ్యక్షునిగా లంకి శ్రీనివాస్ (చిన్ని), ప్రధాన కార్యదర్శిగా గూడూరి సుబ్బారావు, కార్యనిర్వహక కార్యదర్శులుగా గోల్తి పాండురంగచారి, ఎండి అస్లాంభాష, నేదునూరి గంగాధర్, కార్యదర్శులుగా బేతనబట్ల పద్మ, సారిక ఆంజనేయులు, బొత్స వెంకటరమణ, కోశాధికారిగా కొల్లిపాకుల దుర్గాప్రసాద్ లను నియమించడం జరిగిందని తెలిపారు. కార్పొరేషన్ గా మారనున్న భీమవరం పట్టణంలోని మిగిలిన సామాజిక వర్గ కులాలకు చెందిన టిడిపి నాయకులను విలీన గ్రామాలకు చెందిన టిడిపి వారిని కమిటీలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిశీలకుడు, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న తెదేపాకు పట్టణ అధ్యక్షునిగా పనిచేస్తామంటూ ఎక్కువమంది ఆశించడం పార్టీ గొప్పతనమని కమిటీలో పదవి లభించని వారికి త్వరలోనే వారికి మంచి పదవులు కల్పించడం జరుగుతుందని అన్నారు. సమావేశానికి ముందు ఇటీవల మృతి చెందిన యర్ర నారాయణస్వామి, ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మామిడిశెట్టి ప్రసాద్, మైలబత్తుల ఐజాక్ బాబు, మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసీమ బేగం, చల్లబోయిన సుబ్బారావు, ఎరకరాజు గోపాలకృష్ణంరాజు, వీరవల్లి శ్రీనివాస్, రేపు వెంకన్న, కౌరు పృద్విశంకర్, కడలి వాసు, బొడ్డు మోహన్, చల్లబోయిన గోవింద్, గంటా త్రిమూర్తులు, మద్దుల రాము, మలువలస రాము, వీరవల్లి సూరిబాబు, బొక్కా సూరిబాబు, కొండ్రు శ్రీనివాస్, పంతం వెంకటసతీష్, ఎండి నౌషాద్, గునుపుటి తిరుపాల్, ఎండి షాభు, ఎస్కే రబ్బాని, ఎండి ఫిరోజ్, చల్లబోయిన కిరణ్ కుమార్, ములుగుర్తి శివాని, పంపన సుధాకర్, కొయ్యలగడ్డ గణపతి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల కన్వీనర్లు పార్టీ నేతలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ ఏప్రిల్ 2 ప్రజా పాలన ప్రతినిధి: వైసీపీ పా ర్టీ ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు వైసిపి గృహ సారధులు మరియు పార్టీ ముఖ్య నేతలతో స్థానిక ఎ మ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ఒక ప్రత్యేక స మావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో భాగం గా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో వైసీపీ విజయడంకా మోగించటానికి కావలసిన అన్ని ఏ ర్పా ట్లకు సంసిద్ధమై ఉండాలని పార్టీ నేతలకు పిలుపుని చ్చారు ప్రజల్లో ఉన్నటువంటి సమస్యలను వారి ఇం టికి వెళ్లి కనుక్కొని పరిష్కరించే కార్యాచరణ ఏప్రిల్ ఏడవ తారీఖు నుంచి రూపొందిస్తున్నామని ఆయన తెలిపారుప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయం సేకరించి - ప్రభుత్వం చేస్తున్న మంచి ప నులను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారుతెలు గుదేశం పార్టీ నిత్యం విషం చిమ్ముతూ అబద్దాలను ప్ర చారం చేస్తూ పబ్బం గడుపుకుంటుందన్నారు చంద్ర బాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారురాజకీ యా ల్లో ..ప్రభుత్వ పరిపాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి ప్రజల ఇంటిముందుకే ప్రభుత్వ పరిపా లన చేరువు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జ గన్ మోహన్ రెడ్డి దన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, నాలుగు మండలాల పార్టీ క న్వీనర్లు, సచివాలయాల కన్వీనర్లు, జడ్పిటిసిలు -ఎం పీపీలు, పలు గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సి ల్ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో బొల్లవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి : విద్యార్థులకు మరియు సత్తెనపల్లి టౌన్ నందు 10 వ తరగతి విద్యార్థులకు మొత్తం 50 మందికి ఎస్ బి జి డిగ్రీ కళాశాల వారి సహకారం తో ఎక్సామ్ పాడ్స్, పెన్సిళ్ళు, స్కేల్లు మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎస్ బి జి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శివారెడ్డి మాట్లాడుతూ 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విధ్యార్థులకు పలు మెలకువలు సూచనలు తెలియజేసారు. ఎన్నో స్వచ్ఛంద సేవా సంస్థలు ఉన్నప్పటికీ రోటరీ క్లబ్ కి సమాజంలో మంచి గుర్తింపు ఉందని, వారు చేస్తున్న సేవాకార్యక్రమాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు పాయసం మహేష్ బాబు, జిల్లా సమన్వయకర్త బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్, కోశాధికారి స్వామినాథన్ బాలసుబ్రమణ్యం,మాతంగి సాంబశివరావు, గూడ ఆదిశేషిరెడ్డి, డాక్టర్ కే నాగేశ్వరరావు, దేవరాజ్ వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణధ్యక్షుడుగా యర్రబోతు అర్జున్ నియామకం



గుడివాడ : బిజెపిని బలోపేతం చేసేందుకు పట్టణాధ్యక్షుడిగా యర్రబోతు అర్జున్ ఎంపిక అభినందనీయమాని జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు, రాష్ట్ర నాయకులు రామినేని వెంకటకృష్ణలు అన్నారు. అదివారం స్థానిక బిజెపి కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో వారు మాట్లాడుతూ గత 20సం॥ల క్రితమే బిజెపి పట్టణాధ్యక్షుడిగా పనిచేసిన యర్రబోతు అర్జున్ నియమకం వల్ల పార్టీ అభివృద్ధి చెందుతుందన్నారు. అర్జున్ నియమాక పట్ల పలువురు అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, నాయకులు సూరే గాంధీ, శలంకాయల లీలాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి: మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ



గుడివాడ : సోమవారం నుండి పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో జరిగే 10వ తరగతి పరిక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక ఏజికె మున్సిపల్ ఉన్నతపాఠశాలలో ప్రభుత్వం పాఠశాల 10వ తరగతి విద్యార్థులుకు ఉపాధ్యాయులు పరిక్షలలో వచ్చె సబ్జెక్టులు, వాటికి వచ్చే సమాదనలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ పాఠశాలను సదర్శంచి పలు చూచనలు చేశారు.

## ఆర్కే చొరవతో మరింత ఖ్యాతి గడిస్తున్న ప్రసిద్ధ ఆలయాలు



మంగళగిరి ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మెల్యే ఆర్కే మంగళగిరి నియోజకవర్గం లో సుమారు 2.50 కోట్ల రూపాయలతో చురుకుగా దుగ్గిరాల మండలంలోని కంఠంరాజు కొండూరు గ్రామం శ్రీ మహంకాళీ అమ్మవారి దేవాలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే ఆర్కే రెండవ పర్యాయం మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యునిగా ఎన్నికయిన నాటి నుండి అనేక అభివృద్ధి పనులతో పాటు నియోజకవర్గంలో ఉన్న పలు ప్రసిద్ధ దేవాలయాలు మరింత ఖ్యాతి గడిస్తున్నాయి. ఇప్పటికే మంగళగిరి శ్రీ లక్ష్మి నరసింహ దేవస్థానంతో పాటు కొండ పైన ఉన్న గండాలయ స్వామి వారి కీర్తి , కాజ రామాలయం , లక్ష్మి నరసింహ స్వామీ దేవస్థానం ఆస్తుల పరిరక్షణ , కళ్యాణ పుష్కరిణికి ( పెద కొనేరు) పూర్వ వైభవం ఇలా నియోజవర్గంలోని పలు దేవాలయాల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు ముమ్మరంగా సాగుతున్నాయి. తాజాగా దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరు గ్రామంలో వేంచేసియున్న ప్రసిద్ధ శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానం కీర్తి ప్రతిష్ట మరింత ఖ్యాతి గడించనుంది. అలాగే పలువురు దాతలు దొంతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి గారు మరియు మారెళ్ళ పుల్లారెడ్డి గార్లు తమ సహకారం అందిస్తుండడంతో భక్తులతో పాటు మంగళగిరి నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే ఆర్కే వారికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఐదు నెలల కాలంలో ఈ ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి కానుండడంతో ఆలయ ఖ్యాతి మరింత పెరగనుంది.

## చరిత్రలో మనిషిని చిరస్థాయిగా ఉంచేది సేవాగుణం ఒక్కటే: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: చరిత్రలో చిరస్థాయిగా ఉంచేది సేవాగుణం ఒక్కటేనని, అలాంటి సేవా గుణం ఉన్న వారి శతాబ్దాలు గడిచినా లక్ష్మీ వెంకయ్యమ్మ గారిలా చిరస్థాయిగా ఉంటారని ప్రముఖ విద్యావేత్త, జగ్గంపేట నియోజకవర్గ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు కాట్రావులపల్లి శ్రీ పానుగంటి లక్ష్మీ వెంకయ్యమ్మ గారి సత్రం 137వ ఆవిర్భావ దినోత్సవం సత్రం ఈవో శర్మ గారు సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పిట్టా సుగుణరావు గారి అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ పాల్గొన్నారు.సర్పంచ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమంలో భాగస్వామ్యం చేసినందుకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ మనుషులు అందరం తల్లి, తండ్రి, గురువు, సమాజం నుండి ఏదోఒకటి తీసుకొనే బ్రతుకుతామని,అందరికీ ఋణపడిపోయి ఉన్నామని, ఆ ఋణం తిరిగి తీర్చేయాలని, అలా తీర్చాలంటే సేవాగుణం కలిగి ఉండాలని, తల్లిని, తండ్రిని వృద్ధాప్యంలో బాగా చూసుకోవాలని ఋణం తీర్చుకోవాలని అన్నారు. గురువును గౌరవించాలని, సమాజాన్ని, సాటి వారిని ప్రేమిచాలని అన్నారు. స్వార్ధం వీడి, అందరూ బాగుండాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్రం వారు ఏర్పాటు చేసిన వస్త్రధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మలిరెడ్డి సత్తిబాబు,జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా, కంటే రామారావు, బాబు, విష్ణు, ఐ ఆర్ గోపాలరావు, ఐ ఆర్ గోపి, పలువురు రైతులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు

## కృష్ణవరంలో ఉలిసి అయిరాజ్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో తదేకం ఫౌండేషన్ సహకారంతో కిర్లంపూడి మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజ్ నేతృత్వంలో ఉచితంగా కంటి వైద్య శిబిరం మరియు మెడికల్ క్యాంప్ జగ్గంపేటకు చెందిన కార్తికేయ హాస్పిటల్,అమ్మ ఐ కేర్ డాక్టర్స్ వైద్య సేవలు ద్వారా 382 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ముఖ్యంగా కళ్ళ జోళ్ళు ఉచితంగా ఇవ్వడం గమనార్హం.మెడికల్ క్యాంప్ నిర్వహించి భారీ సంఖ్యలో మందులు కూడా ఉచితంగా అందచేశారు. ఈవైద్య శిబిరానికి కృష్ణవరం,బూరుగుపూడి, సోమవరం,గోనెడ గ్రామాల నుండి ప్రజలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్, నియోజకవర్గ నాయకులు పాలిశెట్టి సతీష్,బీదీల రాజబాబు,మండల నాయకులు గాబు రాజు,సిహెచ్ దుర్గ,తోట రవి తేజ, మద్దూరి సతీష్,దేసినీడి శివ, మేకా జాన్,బి.సతీష్, ఉలిసి ఆనంద్, నల్లంసెట్టి మోహన్ ,నీలం నూకరాజు,మిరియాల వినోద్, అధిక సంఖ్యలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకు వడ్డీ మాఫీతో, టాప్ 20లో నరసరావుపేట చరిత్రలో ఆస్తి పన్ను ఆదాయం 13.76 కోట్లు





పల్నాడు జిల్లా .నరసరావుపేట .ఏప్రిల్ 2 (ప్రజా పాలన ప్రతినిధి) నరసరావుపేట చరిత్రలో 2022-2023 సంవత్సరానికి గాను 13.76 కోట్లు రూపాయలు వసూలు చేయటానికి మున్సిపల్ శాఖకు సహకరించిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి మా కృతజ్ఞతలు.నరసరావుపేట ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ఎం శ్రీనివాసరావు సిబ్బంది. గత 2021- 2022 సంవత్సరానికి గాను 7 కోట్లు రూపాయలు వసూలు కాగా, 2022-2023 సంవత్సరానికి 16.25 కోట్లు గాను 13.76 కోట్లు రూపాయలు వసూలు 85% కృషిచేసిన మున్సిపల్ సిబ్బందికి మరియు సచివాలయం సిబ్బందికి మరియు నరసరావుపేట ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలిపిన గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

# మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలనే ఉద్దేశంతో సీఎం జగన్ ఆసరా పథకం ప్రారంభించారు: నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఏప్రిల్ 2 ( ప్రజా పాలన ప్రతినిధి ): మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలనే ఉద్దేశంతో పాదయాత్రలో ఇచ్చిన హామీతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ ఆసరా పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలను ఆదుకుంటున్నారు అని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రొంపిచర్లలో మహిళలను వ్యాపార వేత్తలుగా చేయాలని ఆకాంక్షతో ముఖ్యమంత్రి 86వేల 616 మహిళలకు బ్యాంకులు ద్వారా 4,355 కోట్ల రూపాయలు అందిస్తూ ఆ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవ వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని సన్మానం చేసిన డ్వాక్రా అక్క చెల్లెమ్మలువైయస్సార్ ఆసరా పథకం కింద మూడో విడత 1088 స్వయం సహాయక సంఘాలకు 10,880 మంది అక్క చెల్లెమ్మలకు 9కోట్ల 7లక్షల 30వేల (9,07, 29,340) రూపాయలు పంపిణీ చేశారు.శ్రీ నిధి ఉన్నతి రుణాలు పథకం ద్వారా 1798 మంది లబ్ధిదారులకు (7,98,25,000) కోట్ల రూపాయలు పంపిణీ చేశారు.వైయస్సార్ ఆసరా పథకం మూడవ విడత చెక్ పంపిణీ కార్యక్రమాన్ని నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని రొంపిచర్ల మండలం జడ్పీ హైస్కూల్లో లబ్ధిదారులతో ఆదివారం సమావేశంలో గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లో సాధికారిక తెచ్చే విధంగా దాదాపు 25 వేల 500 కోట్ల రూపాయలు నాలుగు విడతల్లో చెల్లించే విధంగా అమలు జరిగే కార్యక్రమం వైయస్సార్ ఆసరా పథకం అన్నారు. 2019 నాటికి రాష్ట్రంలోని వివిధ బ్యాంకుల్లో మహిళా సంఘాలు తీర్చవలసిన అప్పు 25 వేల 500 కోట్ల రూపాయలతో ఉందన్నారు. మహిళల ఆర్థిక స్థితి స్పందించిన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకు అనుగుణంగా నాలుగు దాఫాలో బ్యాంకు రుణాలు మాఫీ చేసే విధంగా ముఖ్యమంత్రి ముందుకు వెళ్లారన్నారు. మూడవ విడతతో రాష్ట్ర వ్యాప్తంగా 19 వేల 178 కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 78 లక్షల 94 వేల 169 మంది మహిళలకు రెండు వాయిదాలలో 12,758 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు, మూడవ విడత కింద 6,419 కోట్ల రూపాయలు అందిస్తున్నారన్నారు.. మహిళలను వ్యాపార వేత్తలుగా చేయాలని ఆకాంక్షతో ముఖ్యమంత్రి 86 వేల 616 మహిళలకు బ్యాంకులు ద్వారా 4,355 కోట్ల రూపాయలు అందిస్తూ ఆ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు తెలిపారు..రొంపిచర్ల మండలంలో వైయస్సార్ ఆసరా పథకం కింద మూడో విడత 10,880 మంది లబ్ధిదారులు 9 కోట్ల 7లక్షల 30 వేల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు, గత మూడు సంవత్సరాలుగా మహిళల లబ్ధిదారులకు వివిధ పథకాలైన ఆసరా, వైయస్సార్ చేయూత, చేదోడు, కాపు నేస్తం, వైయస్సార్ సున్నా ఒడ్డీ, ఈ బీసీ నేస్తం, జగనన్న విద్యా దీవన, జగనన్న వసతి దీవన, పేదలందరికీ ఇల్లు పథకాలు ద్వారా ఆర్థిక ప్రయోజనం పొందారని గౌరవ శాసనసభ్యులు డా??గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు ఈ సందర్భంగా తెలిపారు..రాష్ట్రం లో పొదుపు సంఘాలు 99.95% రుణాలను చెల్లిస్తూ రికవరీలో దేశానికే రోల్ మోడల్ గా ఉన్నారని డా.గోపిరెడ్డి తెలిపారు.. ఈ సందర్భంగా రొంపిచర్ల మండలం లోని 1088 స్వయం సహాయక సంఘాలకు వైస్సార్ ఆసరా 3వ విడత 9కోట్ల 7లక్షల 30వేల రూపాయల చెక్ ను డా.గోపిరెడ్డి మహిళా సంఘలకు అందించారు.. ఈ కార్యక్రమంలో నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , మండల ఉన్నత అధికారులు రొంపిచర్ల ఎండిఓ , ఏపీఎం ఏపీవోలు , ఎంపీపీ , జడ్పిటిసి , వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు, మండలం లోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, అన్ని శాఖల కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్లు, మండల కన్వీనర్లు, డ్వాక్రా అక్క చెల్లెమ్మలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు, కార్యకర్తలు, మహిళ అభిమానులు, పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మనం ట్రస్టు రక్తదాన శిబిరం



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: మనం చారిటబుల్ ట్రస్టు మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం వై.ఎం.వి.ఎ.హాలులో రక్తదాన శిబిరం,ఉచిత వైద్య పరీక్ష శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, డాక్టర్ అనుసూరి పద్మలత రక్తదాన శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు ఎవరికి ఏ కష్టం వచ్చినా మేమున్నామంటూ సాయం చేసే మనం ట్రస్టు నిర్వాహకులను అభినందనీయులన్నారు.సమాజానికి తమవంతు సేవలు అందించడానికి కృషి చేస్తున్న మనం ట్రస్టుకు తన సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు.అవసరమైన వారికి విద్య,వైద్య,భోజన సేవలు అందిచడం గొప్ప విషయమన్నారు.డాక్టర్ అనుసూరి పద్మలత మాట్లాడుతూ సేవాకార్యక్రమాలకు రాజమండ్రి పేరుగాంచిందని,మనం ట్రస్టు కూడా మంచి సేవలు అందించడం అభినందనీయమన్నారు.ట్రస్టు చైర్మన్ కట్టా వీరబాబు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా తమ ట్రస్టు ద్వారా అనేక సేవాకార్యక్రమాలు చేశామన్నారు.కరోనా సమయంలో 83 రోజుల పాటు వలస కార్మికులకు,అవసరార్ధులకు భోజనాలు, మందులు, ఆర్థిక సాయం,అనాథ శవాలకు అంత్యక్రియలు వంటివి నిర్వహించామన్నారు.మూడో వార్షికోత్సవం సందర్భంగా పూజితా అనే బాలిక వైద్యం నిమిత్తం రూ.లక్ష చెక్కు ద్వారా అందించామని, ప్రమాదంలో మృతిచెందిన తమ ట్రస్టు సభ్యుడు వనం గోవిద్ కుటుంబానికి అండగా నిలిచి ఇద్దరు పిల్లల్ని దత్తత తీసుకుని చదివిస్తున్నామని తెలిపారు.పలువురు ఎన్జీవోలను సత్కరించామన్నారు.తమ ట్రస్టు 36 శాఖలతో పనిచేస్తున్నట్లు వీరబాబు చెప్పారు. గర్భిణిలను,ఇతరులకు వైద్య సేవలు అందించడానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తున్నామని దీనికి విరాళాలు ఇచ్చి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులతోపాటు స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు,అమిర్ పాషా, యువ నాయకుడు ఆకుల బాపిరాజు, చిరంజీవి యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏడిద బాబి,తాడాల చక్రవర్తి,నున్న సీతారామయ్య తదితరులను సత్కరించారు.కార్యక్రమంలో ట్రస్టు ఫౌండర్ మర్రి దుర్గేష్, కార్యదర్శి సప్పా హరిప్రసాద్ కర్రి కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.భువన,పూజిత నృత్య ప్రదర్శన అలరించింది.

## రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఏప్రిల్ 2 (ప్రజా పాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మహాత్మా గాంధీ పట్టణ మహిళా సమైక్య అధ్యక్షురాలు సయ్యద్ ఫాతిమా తెలిపారు.ఆదివారం ఉదయం 11 గంటలకు మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలు స్టేడియంలో మహాత్మా గాంధీ పట్టణ మహిళ సమైక్య అధ్యక్షురాలు సయ్యద్ ఫాతిమా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒకటో వార్డు ఇన్చార్జి వాసంతి ,32 వ వార్డు ఇన్చార్జిలు శేషమ్మ , పుల్లంశెట్టి శ్రీను , కోటి రెడ్డి గ, షేక్ వజీద్ గ,33వ వార్డు ఇన్చార్జిలు మర్రిపూడి రాంబాబు , కంచర్ల రామకోటేశ్వరావు , 34వ వార్డు ఇంచార్జి సయ్యద్ మహబూబి , మెప్మా సీఎంఎం ఉమర్ , సి ఓ నూర్జహాన్ , సమైక్య ఆర్పీలు, ఓబీలు మరియు సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు ఫాతిమా మాట్లాడుతూ ఒకటో వార్డు మూడో విడత రుణమాఫీ కింద 26 లక్షల 73000, 32 వ వార్డు 22 లక్షల పదివేలు, 33 వ వార్డు 37 లక్షల ఏడు వేలు, 34 వార్డు 29 లక్షల 92000,వైయస్సార్ ఆసరా ఇచ్చినందుకు మన ముఖ్యమంత్రి గారైన వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మరియు మన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. సంఘాల సభ్యులందరూ కూడా మన ముఖ్యంగా మంత్రి కి మరియు మన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో మహిళలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఆసరా అమ్మబడి చేయూత వంటి పథకాలను ప్రవేశపెట్టి ఎంతోమంది మహిళా జీవితాలను మార్చాలని అన్నారు మహిళలకు కొండంత అండగా సీఎం జగన్ ఉంటూ ప్రతి కార్యక్రమాల్లోనూ మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించి మహిళలను గౌరవంగా చూస్తున్నారని అన్నారు మహిళలకు ఆసరా వంటి పథకం ఎంతో మేలు చేస్తుందని అన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనే దళిత బహుజనలకు రక్షణ



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన ప్రతినిధి: పాకాల అంబేద్కర్ భవనం సర్వ సభ్యుల సమావేశం ఆదివారం స్థానిక అంబేద్కర్ భవనంలో అధ్యక్షులు వి.ఆనందయ్య అధ్యక్షతన జరిగింది,. ఈ సభకు ప్రధాన వక్తగా, ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జడ్జి పి.గుర్రప్ప గారు, సీనియర్ జర్నలిస్ట్ ఎం.నాగరాజు గారు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి.అంజయ్య గారు, హాజరవడం జరిగింది. రిటైర్డ్ జడ్జి పి.గుర్రప్ప గారు మాట్లాడుతూ మనం ఐక్యంగా ఉండాలని అలా ఉంటేనే మనకు బలం పెరుగుతుందని కోరారు. సీనియర్ జర్నలిస్ట్ ఎం.నాగరాజు గారు మాట్లాడుతూ మనలో ఉన్న సభ్యులు ఐక్యంగా ముందుకు పోవాలని, అంబేద్కర్ గారి ఆశయాలు నిత్యం కొనసాగించి ప్రచారం చేసి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని కోరారు. ఆర్.పి.ఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి.అంజయ్య గారు మాట్లాడుతూ విడివిడిగా ఉంటే ప్రయోజనం చేయలేమన్నారు కలిసికట్టుగా ఐక్యతతో బహుజన రాజ్యాధికారం వైపు పయనించాలన్నారు. అంబేద్కర్ భవన్ అధ్యక్షులు వి. అనందయ్య గారు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధనే, దళితులకు విముక్తి మార్గం అన్నారు. అంబేద్కర్ భవనం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా జగ్గంపేట మండల ఫోటోగ్రాఫర్ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. :కాకినాడ జిల్లా, జగ్గంపేట మండల ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం రాజపూడి చల్లా నాగేశ్వరరావు కళ్యాణ మండపం నందు ఘనంగా జరిగింది. ముందుగా ప్రమాణ స్వీకారోత్సవానికి వచ్చిన ఫోటోగ్రాఫర్ల జిల్లా కార్యవర్గాన్ని స్టేజి పైకి ఆహ్వానించి వారిని కండువాలతో, పూలమాలలతో సత్కరించారు. అనంతరం గతంలో విధులు నిర్వహించిన జగ్గంపేట మండల ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులను స్టేజిపైకి ఆహ్వానించి కండువాలతో, పూలమాలలతో సత్కరించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఫోటోగ్రాఫర్ల మాజీ అధ్యక్షులు సైలా శ్రీనివాస్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ నూతన కార్య వర్గం చే ముఖ్య అతిథులుగా సమావేశంలో పాల్గొన్న జిల్లా యూనియన్ కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించి అసోసియేషన్ మరింత బలపడడానికి తగిన సూచనలు, సలహాలు తెలియజేశారు. మండల నూతన అధ్యక్షులుగా మంచాల హేమాద్రి ప్రసాద్, కార్యదర్శిగా నకిరెడ్డి విష్ణు చక్ర రావు, కోశాధికారిగా గడ్డం ఆచ్చి రాజు, జిల్లా మెంబర్ గా పితాని చిట్టిబాబు, ఉప అధ్యక్షులుగా వాకాడ రవి సూర్య ప్రకాష్, జాయింట్ కార్యదర్శిగా చంద్రమౌళి రాజశేఖర్, ఆర్గనైజేషన్ కార్యదర్శిగా అల్లాడ పాపారావు, కార్యవర్గ సభ్యులుగా బొదిరెడ్డి దుర్గారావు, దెయ్యాల స్వామి, కనుమ రెడ్డి విజయ్, కామేష్, పితాని స్వామి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు అందరూ పాల్గొన్నారు.

## కొరటాల మీద పెద్ద బాధ్యత ఉంది..!



ఆచార్య ముందు వరకు సూపర్ హిట్ ట్రాక్ రికార్డ్ ఉన్న డైరెక్టర్ కొరటాల శివ ఒక్క సినిమా ఫ్లాప్ తో కెరీర్ గ్రాఫ్ పడిపోయేలా చేసుకున్నాడు. ఆచార్య ఫ్లాప్ కి డైరెక్టర్ దే పూర్తి తప్పు అన్నట్టుగా టాక్ వచ్చిన విషయం తెలిసిందే. ఆచార్య రిలీజ్ తర్వాత ఏడాది పాటు కొరటాల కనిపించలేదు. ఫైనల్ గా ఎన్.టి.ఆర్ 30వ సినిమాతో వార్తల్లో నిలిచాడు కొరటాల శివ. తనని తాను రీ ఫ్రెష్ చేసుకుని తారక్ సినిమాతో మరోసారి తన సత్తా చాటాలని చూస్తున్నాడు కొరటాల శివ. ఆర్.ఆర్.ఆర్ తో వరల్డ్ వైడ్ గా సూపర్ పాపులర్ అయ్యాడు ఎన్.టి.ఆర్ ఆ సినిమా తర్వాత చేస్తున్న ఈ ప్రాజెక్ట్ పై అంచనాలు భారీగా ఉంటాయి. పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో డైరెక్టర్ గా కొరటాల శివ మీద చాలా పెద్ద బాధ్యత ఉంది. ట్రిపుల్ ఆ తర్వాత ఎన్.టి.ఆర్ ఛాన్స్ ఇచ్చాడు అంటే ఆ స్టాండర్డ్స్ లోనే సినిమా ఉండేలా చూసుకోవాలి. ఈ విషయంలో కొరటాల శివ మరింత ఫోకస్ తో పనిచేయాల్సి ఉంటుంది. కొరటాల శివ రైటర్ గానే కాదు డైరెక్టర్ కూడా సూపర్ హిట్స్ అందుకున్నాడు. ఒక్క ఫ్లాప్ అతని కెరీర్ మీదే మచ్చ పడేలా చేసుకున్నాడు. అయితే ఎన్.టి.ఆర్ సినిమాకు ఆ తప్పు జరగకుండా ప్రీ ప్లాన్ గా ఉన్నట్టు తెలుస్తుంది. రీసెంట్ గా సెట్స్ మీదకు వెళ్లిన ఎన్.టి.ఆర్ 30వ సినిమా మొదటి షెడ్యూల్ ని ఒక భారీ షెడ్యూల్ తో ప్లాన్ చేస్తున్నారట. కొరటాల శివ రియల్ స్టామినా ఏంటన్నది ఈ సినిమాతో ప్రూవ్ అవుతుంది. ఎన్.టి.ఆర్ ఈ సినిమా తర్వాత ప్రశాంత్ నీల్ తో ఒక సినిమా లైన్ లో పెట్టాడు. దాని తర్వాత మళ్లీ రాజమౌళితో సినిమా ఉంటుందట. మహేష్ సినిమా తర్వాత మళ్లీ రాజమౌళి తారక్ కాంబో మూవీ చేస్తారని టాక్.

## విజయ్ "లియో" షూట్ పై లేటెస్ట్ అప్డేట్.!




ఇళయ దళపతి విజయ్ హీరోగా త్రిష హీరోయిన్ గా కోలీవుడ్ స్టార్ దర్శకుడు లోకేష్ కనగ రాజ్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ సినిమా "లియో" కోసం అందరికీ తెలిసిందే. మరి మేకర్స్ రీసెంట్ గానే కాశ్మీర్ లో ప్లాన్ చేసిన భారీ షెడ్యూల్ ని కంప్లీట్ చేయడంతో సినిమాలో చాలా వరకు షూటింగ్ కంప్లీట్ అయ్యిపోయింది. ఇక సరికొత్త షెడ్యూల్ కూడా స్టార్ట్ కానుండగా మరి బ్యాలన్స్ షూట్ పై లేటెస్ట్ అప్డేట్ తెలుస్తుంది. ఈ సినిమాకి ఇంకా అయితే కేవలం రెండు నెలలు మాత్రమే షూట్ ఉందట. దీనిని కూడా అనుకున్న టైం లో కంప్లీట్ చేయాలని లోకేష్ ఫిక్స్ అయ్యినట్టుగా తెలుస్తుంది. మరి ఈ నెక్స్ట్ షూట్ చెన్నై మరియు హైదరాబాద్ లలో జరగనుంది. ఆల్రెడీ లోకేష్ షూటింగ్ ప్లానింగ్ ఎంత పర్ఫెక్ట్ గా ఉంటుందో అందరికీ తెలిసిందే. మరి "లియో" ని కూడా అలాగే కంప్లీట్ చేసి నెక్స్ట్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు అయితే స్టార్ట్ చేయనున్నారు.

## తైవాన్ లోనూ భారతీయుడు సమరం




ఇండియన్-2 చిత్రీకరణ శర వేగంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇటీవలే వైజాగ్...చెన్నై షెడ్యూల్ కూడా పూర్తయింది. రెండు భారీ షెడ్యూల్స్ అయినా ఎక్కడా విరామం తీసుకోకుండా వాటిని పూర్తిచేసారు. అందుకోసం యూనిట్ రెయింబవళ్లు శ్రమించింది. కమల్ హాసన్ సహా కీలక నటీనటులపై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ముఖ్యంగా వైజాగ్ షెడ్యూల్ లో సేనాపతిపై చిత్రీకరించిన సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని యూనిట్ వర్గాల నుంచి లీకైంది. అయితే తైవాన్ షెడ్యూల్ అంతకు మించి ఉండబోతుందన్నది తాజా అప్ డేట్. అవును చెన్నై షెడ్యూల్ అనంతరం తైవాన్ లో ఓ షెడ్యూల్ ప్లాన్ చేసినట్లు తెలుస్తుంది. కొన్ని కీలకమైన యాక్షన్ సన్నివేశాల కోసం యూనిట్ తైవాన్ వెళ్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇందులో కమల్ హాసన్ -ఎస్. జె సూర్యలపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారుట. ఇవి ఎంతో నేచురల్ గా ఉంటాయని... తైవాన్ లోని కొన్ని ప్రత్యేకమైన లొకేషన్లలో..అక్కడ లోకల్ ఫైటర్స్ తో ఈసన్నివేశాల చిత్రీకరణ ఉంటుందని అంటున్నారు. సాధారణంగా ఇలాంటి నేపథ్యమున్న సినిమాల కోసం శంకర్ విదేశీ లొకేషన్లకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వరు. వీలైనంత వరకూ సెట్ లోనే షూటింగ్ పూర్తిచేస్తారు. కానీ ఈసారి తైవాన్ వెళ్లడం వెనుక ఇంట్రెస్టింగ్ విషయాలు చాలానే కనిపిస్తున్నాయి. ఈ షెడ్యూల్ తో దాదాపు చిత్రీకరణ పూర్తవుతుందని సమాచారం. అటుపై పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా శంకర్ సినిమాలకు సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ పనులు చిత్రీకరణతో పాటు మరోవైపు నిర్మాణానంతర పనులు జరుగుతుంటాయి. కానీ ఇండియన్-2 విషయంలో అలా జరగలేదు. ఇటు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సినిమా షూటింగ్ ని బ్యాలెన్స్ చేయాల్సి రావడంతో! కమల్ సినిమా కి సంబం ధించి మిగతా పనులు చేపట్టలేదు. ఈ నేపథ్యంలో పోస్ట్ ప్రొడక్షన్ డిలే అయింది. తాజాగా షూటింగ్ ముగింపు కి రావడంతో పోస్ట్ ప్రొడక్షన్ పనులు షురూ చేస్తున్నట్లు తెలుస్తుంది.

## చివరికి రామ్ తగ్గేలా ఉన్నాడు




టాలీవుడ్ లో ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల ట్రెండ్ నడుస్తుంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న సినిమాలు ప్రేక్షకులని అలరించడానికి రెడీ అవుతున్నాయి. టైర్ 2 హీరోలు కూడా 50 కోట్లకి పైగా బడ్జెట్ తో సినిమాలు చేస్తూ ఉండటం విశేషం. ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని బోయపాటి దర్శకత్వంలో మూవీ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతుంది. అక్టోబర్ 20న ఈ సినిమాని రిలీజ్ చేయడానికి ప్లాన్ చేశారు. ఇక రవితేజ టైగర్ నాగేశ్వరరావు సినిమాని పాన్ ఇండియా లెవల్ లో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ మూవీ అక్టోబర్ 20న రిలీజ్ చేయనున్నట్లు ఎనౌన్స్ చేశారు. అయితే ఈ రెండు సినిమాలకి పోటీగా ఇప్పుడు బాలకృష్ణ అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కుతూ ఉన్న సినిమా కూడా రాబోతూ ఉండటం విశేషం. ఈ సినిమాని తాజాగా ఆయుధపూజతో దసరాకి వస్తున్నాం అని ప్రకటించారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ సినిమాకి కచ్చితంగా ఎక్కువ ఓపెనింగ్స్ వచ్చే అవకాశం ఉంది. అదే జరిగితే రామ్ రవితేజ చిత్రాలకి గట్టి దెబ్బ తప్పదు. అసలు పాన్ ఇండియా లెవల్ లో ప్రూవ్ చేసుకోవడానికి ఇద్దరు హీరోలు సిద్ధం అవుతున్నారు. వారికి ఇప్పుడు బాలయ్య రూపంలో టెన్షన్ స్టార్ట్ అయ్యింది. ఈ మూడు చిత్రాలు రిలీజ్ అయితే కలెక్షన్స్ పరంగా అందరూ కూడా నష్టపోయే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎవరో ఒకరు వెనక్కి తగ్గాల్సిందే అనే మాట ట్రేడ్ పండితుల నుంచి వినిపిస్తుంది. అయితే రవితేజ ఈ కాంపిటేషన్ లో వెనక్కి తగ్గే ఛాన్స్ ఉండకపోవచ్చు అని తెలుస్తుంది. కాని రామ్ పోతినేని బోయపాటి దర్శకత్వంలో మూవీ చేస్తున్నారు. బోయపాటికి బాలకృష్ణకి మధ్య అనుబంధం ఉంది. బాలయ్య కోసం బోయపాటి తన సినిమాని వాయిదా వేసుకునే అవకాశం ఉందనే మాట టాలీవుడ్ సర్కిల్ లో వినిపిస్తుంది. రామ్ బోయపాటి సినిమా కోసం మరో డేట్ ని కూడా చూస్తున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో వీరే వెనక్కి తగ్గుతారని టాక్.

## హైపర్ ఆదికి మైక్ ఇస్తే మోత మోగాల్సిందే..!




జబర్దస్త్ కమెడియన్ గా కెరీర్ మొదలు పెట్టి తన పంచుల ప్రవాహంతో తెలుగు ఆడియన్స్ ని అలరించిన హైపర్ ఆది ఆ క్రేజ్ తో సినిమా ఛాన్స్ లు అందుకుంటున్నాడు. స్వతహాగా రైటర్ కాబట్టి స్టేజ్ ఎక్కి మైక్ అందుకుంటే చాలు త్రివిక్రమ్ రేంజ్ లో స్పీచ్ ఇచ్చేస్తున్నాడు హైపర్ ఆది. ముఖ్యంగా ఏ ఈవెంట్ కి వెళ్తే ఆ హీరో గురించి ఓ రేంజ్ లో ప్రాసలు పంచులు వేస్తూ ఫ్యాన్స్ ని అలరిస్తున్నాడు హైపర్ ఆది. సార్ సినిమా ఈవెంట్ లో త్రివిక్రమ్ గురించి.. రీసెంట్ గా ఓ ఈవెంట్ లో ఎన్.టి.ఆర్ గురించి ఓ రేంజ్ లో మాట్లాడిన హైపర్ ఆది లేటెస్ట్ గా రవితేజ గురించి అదరగొట్టాడు. రవితేజ రావణాసుర సినిమా ఈవెంట్ లో హైపర్ ఆది స్పీచ్ అదిరిపోయింది. రవితేజ ఎనర్జీ గురించి ఆయన ఇచ్చే ప్రోత్సాహం గురించి హైపర్ ఆది తన మాటల్లో ప్రాసతో చెప్పాడు. మైక్ అందుకుంటే చాలు తనలో ఉన్న రైటర్ ని నిద్ర లేపి ఆడియన్స్ ని విజిల్స్ వేసేలా స్పీచ్ ఇవ్వడం నేర్చుకున్నాడు హైపర్ ఆది. నటుడిగానే కాదు రైటర్ గా కూడా తనకు మంచి ఫ్యూచర్ ఉందని ప్రతీసారి ప్రూవ్ చేసుకుంటూ వస్తున్నాడు. రవితేజ గురించి ఆయన చేస్తున్న సినిమాల గురించి హైపర్ ఆది చెప్పుకొచ్చారు. సినీ శ్రామికులకు పని దొరకాలని తను కష్టపడుతున్నారంటూ రవితేజ గురించి ఓ రేంజ్ లో ఎలివేషన్స్ ఇచ్చేశాడు. అంతేకాదు సినిమా చూస్తున్నప్పుడు ఆడియన్స్ ఫీలింగ్ ఎలా ఉంటుందో ట్విస్ట్ ల గురించి ఒకలా.. హీరోయిన్స్ గురించి ఒకలా.. యాక్షన్స్ సీన్స్ గురించి మరోలా ఇలా ఆడియన్స్ ఏమనుకుంటారో కూడా గెస్ చేస్తూ చెప్పాడు.

ఇక చివరగా సినిమా చూసొచ్చాక ఒరేయ్ ఆజాము మళ్లీ సూపర్ హిట్ కొట్టేశాం రా అంటారని చెప్పాడు. ఆది స్పీచ్ ఇచ్చే టైం లో రవితేజ ఫ్యాన్స్ అంతా ఓ రేంజ్ లో కేకలు వేశారు. రవితేజ కూడా ధమాకా నుంచి మా కాంబో బాగా సెట్ అయ్యిందని.. ఆడియన్స్ కూడా మా ఇద్దరి కాంబినేషన్ సీన్స్ ఇష్టపడుతున్నారని.. మళ్లీ మళ్లీ హైపర్ ఆదితో కలిసి పనిచేస్తానని అన్నారు రవితేజ.

## ఎన్టీఆర్ 30"..హాట్ టాపిక్ గా తారక్ మాస్ అవతార్.!



టాలీవుడ్ సినిమా దగ్గర భారీ క్రేజ్ ఉన్న మాస్ హీరో యంగ్ టైగర్ ఎన్టీఆర్ మళ్ళీ తన మాస్ ఛరిష్మా కి తగ్గట్టుగా సాలిడ్ ప్రాజెక్ట్ ని అయితే దర్శకుడు కొరటాల శివతో చేస్తున్నారని చెప్పాలి. మరి రీసెంట్ గానే గ్రాండ్ గా లాంచ్ అయ్యిన ఈ సినిమా నిన్ననే అనుకున్నట్టుగా షూటింగ్ కూడా స్టార్ట్ కావడం పైగా తారక్ నుంచే ఊహించని అప్డేట్ కూడా రావడం అనేది తన ఫ్యాన్స్ కి మరింత కేజ్రీగా మార్చింది. ఇక ఇదిలా ఉండగా ఈ అవైటెడ్ సినిమాలో తారక్ రోల్ లో ఎంత పవర్ ఫుల్ గా ఉంటుందో కొరటాల ఇది వరకే చెప్పారు. కానీ ఆ రోల్ తాలూకా ఆకృతి ఏ తరహా లో ఉంటుంది ఎంత మాస్ గా ఉంటుంది అనేది ఇప్పుడు క్లారిటీ వచ్చింది అని చెప్పాలి. నిన్న వచ్చిన వీడియో లో అయితే ఎన్టీఆర్ లుక్ ఎలా ఉండబోతుందో ఆల్ మోస్ట్ అందరికీ అర్ధం అయ్యిపోయింది. తన డ్రెస్సింగ్ గాని చెవికి పోగులు గాని దీనితో తన రోల్ పక్కా మాస్ అండ్ మంచి డైనమిక్ గా ఉండేలా అనిపిస్తుందని చెప్పాలి. అలాగే తన బాడీ కూడా మళ్ళీ పెంచినట్టు కనిపిస్తున్నాడు. దీనితో ఈ ఊహించని మేకోవర్ అయితే ఇప్పుడు ఫ్యాన్స్ లో హాట్ టాపిక్ గా మారింది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com